నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం- ముగిసిన సుందరకాండ కథాగానం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25: వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నారాయణపేట జిల్లా కేంద్రంలోని జి.పి.శెట్టి ఫంక్షన్ హాల్ లో శనివారం స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి స్వాతి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి స్వాతి దంపతులు జిల్లా కేంద్రంలోని జిపి శెట్టి ఫంక్షన్ హాల్ లో గత ఐదు రోజులుగా సుందరకాండ పారాయణ రచయిత ఎం.ఎస్ రామారావు మనవడు వేద పండితులు శ్రీనివాసరావు చే సుందరకాండ కథాగానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకాన్ని ఆధ్యాత్మిక సొబగు, భక్తి పారవశంతో నేత్రపర్వంగా నిర్వహించారు.

అంతకుముందు ఎమ్మెల్యే దంపతులు పట్టణంలోని గొడుగుగేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. సీతా సమేత ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్రగా సన్నాయి మేళ తాళాలతో జి.పి.శెట్టి ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన కళ్యాణమంటపంలో వేద పండితులు సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవ వేదమంత్రాలతో నారాయణపేట పట్టణమంతా మార్మోగింది. కళ్యాణం అనంతరం ఎమ్మెల్యే దంపతులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

హైదరాబాద్ ఆదివారం 26-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 156 పేజీలు:6 వెల: రూ.1/-

ప్రధాన మంత్రి కావాలనే కోరికతో బీజేపీతో నితీష్ తెగతెంపులు

-హోం మంత్రి అమిత్‌షా

లారియా ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ప్రధాన మంత్రి కావాలనే కోరికతో బీజేపీతో తెగతెంపులు చేసుకుని కాంగ్రెస్ రాష్ట్రీయ జనతాదళ్ తో బీహార్ సీఎం నితీష్ చేతులు కలిపారని హోం మంత్రి అమిత్‌షా అన్నారు. జేడీయూ, ఆర్జేడీలది అపవిత్ర కూటమిగా అభివర్ణించారు. నితీష్ కుమార్‌కు శాశ్వతంగా బీజేపీ తలుపులు మూసేసిందనిచెప్పారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా చేసేందుకు జేడీయూ ఆర్జేడీ, సోనియా గాంధీ కాంగ్రెస్‌తో సుప్రీం అంగీకరించారని చెప్పారు. వెస్ట్ చంపరాన్ జిల్లాలోని లారియాలో శనివారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, బీహార్‌ను ఆటవిక రాజ్యంగా నితీష్ మార్చేశారని ఆరోపించారు. ఎప్పటికప్పుడు మనసు మార్చుకునే నితీష్‌తో భాగస్వామ్యంపై విసుగెత్తిపోయామని, ఇక ఎప్పటికీ ఆయనకి బీజేపీలో చోటు లేదని స్పష్టం చేశారు."జయప్రకాష్ హయాం నుంచి ఆయన (నితీష్) కాంగ్రెస్, జంగిల్ రాజ్‌పై పోరాడారు. ఇప్పుడు లాలూ ఆర్జేడీ, సోనియా గాంధీ కాంగ్రెస్‌తో ఆయన చేతులు కలిపారు. ప్రధాన మంత్రి పదవి కావాలనే ఆశతో అభివృద్ధి వాది నుంచి అవసరవాదిగా మారారు" అని అమిత్‌షా విమర్శలు గుప్పించారు. బీహార్ పరిస్థితి బాగోలేదని, శాంతిభద్రతలు లేవని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే జర్నలిస్టులను చంపుతున్నారని, నితీష్ మాత్రం చూస్తూ ఊరుకుంటున్నారని అన్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాను ప్రధాన మంత్రి నిషేధించారని గుర్తుచేశారు. బీహార్‌లో ఆటవిక పాలనకు చరమగీతం పాడాలంటే ఒకే మార్గం ఉందని, మూడింట రెండు వంతుల మెజారిటీ తిరిగి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని అన్నారు. బీహార్‌లో ప్రతి రోజూ ఏదో ఒక హత్య, అత్యాచారం వార్తలు వెలుగుచూస్తున్నాయని, నితీష్ కుమార్‌కు, ఆయన ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు నివ్వండి

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు నివ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు నేడు రాష్ట్ర ఆర్థిక మరియు ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు ను సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్ రెడ్డి, సెక్రటరి జనరల్ సి.చంద్ర శేకర్ ప్రతినిదుల బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం,1984 సం.లో స్థాపించబడినది. బడీ చౌడీ ఆర్యసమాజ్ భవనము ఎదురుగా స్వంతభవనము నిర్మించుకొని, పెన్స నర్లకు సేవ చేస్తున్నది.2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి, ఇట్టి సంఘం ఆంధ్ర ప్రదేశ్ మరియి తెలంగాణ రాష్ట్రలు గా విడిపోయి పనిచేయుచున్నవి. ప్రస్తు తం ఇట్టి సంఘం 33 జిల్లాశాఖలతో 240 మండల శాఖలతో దాదాపు రెండు లక్షల సభ్యత్వము పనిచేయుచున్నది. సుమారు 100 స్వంత భవనాలు కలిగి వున్నది. తెలంగాణ రాష్ట్ర?అట్టి ప్రకటన ను మా సంఘము హర్షిస్తూ ద్యన్యాదవంలు తెలియజేస్తున్నది.అట్టిట్రస్టులో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్స నర్ల సంఘాలను సభ్యులుగాఏర్పాటు చేస్తామని ప్రకటించినారు.కావున అట్టి ట్రస్టు ఏర్పాటులో "మా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం" ప్రతినిధులను సభ్యులుగా చేర్చాలని కోరినట్లు కార్యదర్శి తిరువరంగం ప్రబాకర్ తెలిపారు..

కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారు

-తెలంగాణలో కేసీఆర్ రాజ్యాంగం అమలు అవుతుంది

-గవర్నర్ తమిళిసైతో షర్మిల భేటీ

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ లో శాంతి భద్రతలు క్షీణించాయని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆరోపించారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై తో షర్మిల భేటీ అయి ర్యాగింగ్ అంశంపై చర్చించారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "తెలంగాణలో వాస్తవ పరిస్థితులను వివరించేందుకే గవర్నర్‌ను కలిశా. కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారు. దేశంలో భారత రాజ్యాంగం అమలులో ఉంటే తెలంగాణలో కేసీఆర్ రాజ్యాంగం అమలు అవుతుంది. తెలంగాణలో ప్రతిపక్షాలకు స్థానం లేదు. ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలనేది కేసీఆర్ ఉద్దేశం. బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో గూండాలు మాత్రమే ఉన్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్‌ను కోరా. వీధి కుక్కలు దాడి చేసి పసి ప్రాణాలు తీస్తే పట్టించుకునే దిక్కులేదు. తెలంగాణలో అన్ని వర్గాలను కేసీఆర్ మోసం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగాలను కేసీఆర్ గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రజల పక్షాన నేను నిలబడితే ఇష్టం వచ్చినట్లు నన్ను తిట్టారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా ఇబ్బందులు పెడుతున్నారు. తొమ్మిది సంవత్సరాల్లో కేసీఆర్ తెలంగాణకు ఏం చేశారు. ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం వైఎస్ఆర్‌టీపీకిప్రతిపక్షాలకు లేదు. అందుకే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్‌ను కోరుతున్నాం. ఇదే విషయంపై త్వరలో రాష్ట్రపతిని కలిసి తెలంగాణలో రాష్ట్రపతి పాలన విధించాలని కోరతాం." అని షర్మిల చెప్పుకొచ్చారు.గవర్నర్‌తో సమావేశం అనంతరం... నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మెడికో విద్యార్థిని ప్రీతిని షర్మిల పరామర్శించనున్నారు. తెలంగాణలో ఎవరికీ భద్రత లేదన్నారు షర్మిల. ప్రీతి ఘటన అన్యాయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై న్యాయవాదిని చంపారని గుర్తుచేశారు. ఇక వైఎస్. వివేకానంద రెడ్డి కేసులో సీబీఐ తన పని తాను చేయాలని కోరుతున్నామన్నారు. చట్టం తన పని తాను చేస్తుందని షర్మిల తెలిపారు.

ఎల్ ఐ సి పెట్టుబడులు ఆవిరి అవుతుంటే మౌనమేల - ప్రధానిని నిలదీసిన కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 25: దేశ అర్థిక వ్యవస్థను కుదిపేస్తున్న బిజినెస్ టైకూన్ అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కేంద్రానికి ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల పైసలతో ఆటలా? అని ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. ఎల్ఐసీ పెట్టుబడులు ఆవిరవుతుంటే మౌనం ఎందుకు? అని ఫైర్ అయ్యారు. సీబీఐ, ఈడీ రాజకీయ ప్రయోజనాల కోసమేనా మౌనం?ల అని ధ్వజమెత్తారు. ప్రజల డబ్బులతో ఆటలాడటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అదాని వ్యవహారంపై వెంటనే జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు వేయాలని కవిత డిమాండ్ చేశారు.

ఎల్ఐసీలో పెట్టుబడులు పెట్టిన ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ట్విటర్‌లో ప్రశ్నించారు. అదానీ కంపెనీల్లో ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎల్ఐసీ పెట్టిన పెట్టుబడుల విలువ 11 శాతం మేర పడిపోవడం పట్ల కవిత స్పందించారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానకి? ట్విట్టర్‌లో ప్రశ్నల వర్షం కురిపించారు. ఇంత పెద్ద కుంభకోణం జరిగి దాదాపు రూ.12 లక్షల కోట్లు నష్టపోయాయని అన్నారు. అయినా సీబీఐ, ఈడీ, రిజర్వ్ బ్యాంకు వంటి సంస్థలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయని నిలదీశారు. ఆ సంస్థలను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకుంటారా అని మండిపడ్డారు.

అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ రిపోర్ట్ బహిర్గతం అయినప్పటి నుంచి అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. దీనిపై కేంద్రం స్పందించి.. జేపీసీ ఏర్పాటు చేసి ఉంటే ప్రజలు నష్టపోయేవారు కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరవాలని కోరారు. జేపీసీని నియమించాలని ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు.

అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది

-హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు మహా కాళీ మహేష్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు జి.అరవింద్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.వెంకటేష్ లు శనివారం గవర్నర్ దత్తాత్రేయ ను రాంనగర్ లోని అయన నివాసం లో కలిసి శాలువాతో సన్మానించి అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ చారిత్రిక నేపథ్యం, బోనాల సంస్కృతి, లాల్ దర్వాజా సింహ వాహినీ శ్రీ మహాకాళి అమ్మవారిని కీర్తిస్తూ దేశ విదేశాల్లో ఉన్న జగత్గురువులు, పండితులు కవులు, కవయిత్రులు ,ఎందరో మహానుభావులు రాసిన దాదాపు 526 కవితల తో కూడిన పుస్తక సంకలనం చరిత్రలో నిలిచి పోతుందని బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మహా కార్యానికి కారకుడు అయిన స్వర్గీయ గౌని మహేష్ గౌడ్ చిరస్మణీయుడు అని దత్తాత్రేయ కొనియాడారు.

మార్చి 3 నుంచి పటాన్ చెరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు : ఎమ్మెల్యే జీఎంఆర్

మెదక్, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి):అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి 3, 4, 6 తేదీలలో పటాన్ చెరు కేంద్రంగా నియోజకవర్గస్థాయి మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మహిళా అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు 20 సంవత్సరాలుగా మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం మార్చి 3, 4, 6 తేదీలలో మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రెండు రోజులు మైత్రి క్రీడా మైదానంలో మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు వివిధ అంశాలలో క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 6వ తేదీన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో బహుమతుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులచే ఉపన్యాసాలు నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మహిళా ఉద్యోగులు, మహిళా ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో సంబరాలకు హాజరై దిగ్విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు లలితా సోమిరెడ్డి, రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్, మెట్టు రమాదేవి కుమార్ యాదవ్, ఎంఈఓలు, సెర్ప్ ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ఆ భూములివ్వాలని కేంద్ర రక్షణమంత్రికి వినోద్‌కుమార్ లేఖ..

హైదరాబాద్, ఫిబ్రవరి 25:కంద్ర రక్షణశాఖ మంత్రికి తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ శనివారం లేఖరాశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రభుత్వం మరోసారి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్ బోర్డు విలీనం చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్స్ ఉన్నాయని, కంటోన్మెంట్ మాకు అప్పగిస్తే జీహెచ్ఎంసీ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు.

ట్రాఫిక్‌తో పాటు జనాభా పెరుగుతున్న కారణంగా అనేక రహదారులను ఏర్పాటు చేసి, కొత్త కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ రోడ్డు విస్తరణ పనులకు రక్షణశాఖ స్థలం ఇవ్వాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కోరారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం కొత్తగా రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్లతో పాటు డ్రైనేజీ సిస్టం మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్, బోయినపల్లి నుంచి కొంపల్లి తరహాలో పారడైస్ నుంచి శామీర్‌పేట్ వరకు ఉన్న రక్షణ శాఖ స్థలాలు ఇస్తే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేసుకుంటామని గతంలోనే కోరామని, ఈ కారిడార్ నిర్మిస్తే కరీంనగర్ నుంచి హైదరాబాద్ ప్రయాణికులకు సమయం ఆదా అవుతుందన్నారు. ఈ మేరకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు.

బంజారాలకు అండగా ప్రభుత్వం : మంత్రి గంగుల

కరీంనగర్, ఫిబ్రవరి 25తాగ్యానికి మారుపేరు సంత్ సేవాలాల్ మహరాజ్ అని, బంజారాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక సప్తగిరి కాలనీలో సేవాలాల్ మహరాజ్ మందిర స్థలంలో నిర్వహించిన ఉత్సవాలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ సేవలను కొనియాడారు. దేశం కోసం బంజారాలు ప్రాణత్యాగాలు చేశారన్నారు. సేవాలాల్ మహరాజ్ జీవిత చరిత్రను భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. జంతుహింస వద్దని, హిందూధర్మం కోసం దేశమంతా ప్రచారం చేసిన మహనీయుడని కొనియాడారు. మహరాజ్ మందిరం, భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.30లక్షలు కేటాయించిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొసీడింగ్స్‌ను బంజారా నేతలకు మంత్రి అందజేశారు.



కొండగట్టు అంజన్న క్షేత్రంలో చోరీ - తు తూ మంత్రంగా చర్యలు

కరీంనగర్, ఫిబ్రవరి 25:కొండ గట్టు అంజన్న క్షేత్రం లో జరిగి చోరీ కేసు సంఘటనలో నామ మాత్రపు చర్యలు తీసుకున్నారు. చోరీ కేసుపై సమగ్రంగా దర్యాప్తు చేయకుండా తు తూ మంత్రంగా నైట్ వాచ్ మెన్ శంకర్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకొన్నారు. దేవాలయ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ కి మెమో ఇచ్చారు. పోలీసులు ఈ సంఘటనను చాలంజ్ గా తీసుకొని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మూడు బృందాలు కర్ణాటక రాష్ట్రం భీసర్ లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. సాంకేతిక పరిజ్ఞానం తో గాలింపులు ముమ్మరం చేశారు.

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండ గట్టు ఆంజనేయస్వామి ఆలయంలో దొంగలు పడి వెండి వస్తువులు దోచుకు పోయారు. శుక్రవారం వేకువజామున 5 గంటలకు సుప్రభాత సేవకు ముందు ఆలయ ఉద్యోగి శ్రీనివాస్ గుడిలోకి వెళ్లగా.. తాళాలు తీసి ఉండటం గమనించాడు. నైట్ వాచ్‌మన్ శంకర్‌ను పిలిచి అడగగా.. తాను తాళాలు తీయలేదని చెప్పాడు. దీంతో శ్రీనివాస్ ఈవో, అర్చకులకు సమాచారం అందించాడు. ఈవో సమాచారం ఇవ్వగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. నిందితుల వేలిముద్రలు, ఇతర వివరాలను సేకరించారు. ఆలయం వెనక వైపు చీకటిగా ఉండటంతో ముగ్గురు వ్యక్తులు భక్తుల మాదిరిగా కాషాయ రంగు వస్త్రాన్ని ముసుగుగా వేసుకొని వెనుక గేట్ వద్దకు వచ్చి తాళం పగలగొట్టారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దాని ప్రకారం అర్ధరాత్రి 1.18 గంటలకు లోపలికి వచ్చారు. ప్రధాన ఆలయ తాళాన్ని విరగ్గొట్టి గర్భగుడిలోకి చొరబడ్డారు. అర్థమండపంలో వెండి తొడుగును లాగేశారు. మరొకదాన్ని తీయబోగా అది రాలేదు. అనంతరం స్వామి వారి మూలవిరాట్టుకు వెనక ఉన్న 200 ఏళ్ల నాటి వెండి మకరతోరణం, స్వామి వారి ఎడమవైపు ఛాతీపై గల రామరక్ష, కిరీటం, గొడు గు, రెండు శరగోపాలను, ఆలయం ముందున్న స్వామి వారి వెండి కవచాన్ని దొంగిలించారు. పక్కనే ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో రెండు శరగోపాలను ఎత్తుకెళ్లారు. రూ.9 లక్షల విలువ చేసే 15 కిలోల వెండి వస్తువులు చోరీ అయినట్టు దేవస్థానం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు ముమ్మరం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అమరావతి, ఫిబ్రవరి 25:ద్విచక్ర వాహనం పై వస్తూ అనారోగ్యానికి గురై రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుచ్చిరెడ్డిపాలెం మండలం రేపాల ముంబై రోడ్ లో శనివారం చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుచ్చిరెడ్డిపాలెం లో చిల్లర అంగడి నలుపుకుంటున్న దర్శి హరి నారాయణ(56) నెల్లూరులో పనులు ముగించుకొని బుచ్చికి వచ్చే క్రమంలో రేపాల వద్ద ముంబై రహదారిపై అకస్మాత్తుగా అదుపుతప్పి కింద పడిపోయాడు. హెల్మెట్ ఉన్నప్పటికీ కింద పడ్డ సమయంలో రాయికి తల తగలడంతో బలమైన గాయమై మృతి చెందాడు. హార్ట్ ఎటాక్ రావడంతో కింద పడిపోయి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

వాతావరణ ప్రతికూల మార్పులతో భవిష్యత్తు అంధకారంలో పడనుందా....!

మానవ ప్రేరేపిత అనాలోచిత విశృంఖల విధ్వంసక చర్యల కారణంగా ప్రమాదకర వాతావరణ మార్పులు జరిగి ప్రపంచవ్యాప్తంగా బిలియన్ల ప్రజల జీవితాలు ప్రభావితం అవుతున్నాయని 'ఇంటర్‌గవర్నమెంటల్ పానెల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్, ఐపిసిసి' హెచ్చరికలు చేయడం మనకు తెలుసు. ప్రపంచ దేశాలు సత్వరమే తగు చర్యలు చేపట్టని యెడల రాబోయే రోజుల్లో అతి తీవ్రమైన వాతావరణ దుష్ప్రభావాలను ఎదుర్కోవలసి వస్తుందని నివేదిక స్పష్టం చేస్తున్నది. వాతావరణ ప్రతికూల మార్పులు జరిగినపుడు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ సమతుల్యత, భూగోళ సహజత్వం పట్టు తప్పి మానవాళి సాధారణ జీవనవిధానం ప్రశ్నార్థకం కానుందని పలువురు పర్యావరణ నిపుణులు వివరిస్తున్నారు. వాతావరణ ప్రతికూలతలను తగ్గించడానికి ప్రపంచ దేశాలన్నీ ఐక్యతతో తగు చర్యలు తీసుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఇలాంటి పరిస్థితులే ఇక ముందు కూడా కొనసాగితే రానున్న రెండు దశాబ్దాలలో భూతాపం 1.5 – 2.0 డిగ్రీ సెల్సియస్ పెరుగుతుందని, దీనితో భయంకర కోలుకోలేని దుష్ప్రభావాలు మానవాళిని వెంటాడుతాయనే వాస్తవాన్ని వెల్లడించింది.

ఐపిసిసి నివేదిక ముఖ్యాంశాలు:

ఐపిసిసి విడుదల చేసిన 'క్లైమేట్ ఛేంజ్ 2022 : ఇంపాక్ట్ (ప్రభావం), అడాప్టేషన్ (అనుసరణ), వల్నరబిలిటీ (దుర్బలత్వం)' నివేదికను 195 దేశాల సభ్యులు ఆమోదించి, పలు శాస్త్రీయ సూచనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన అతి పెద్ద విశ్లేషణలో ఐపిసిసి అధ్యయనంలో 67 దేశాలకు చెందిన 270 పర్యావరణ శాస్త్రజ్ఞులు, 675 మంది పర్యావరణ హితవరులు, 34,000 రెఫరెన్సులు, 62,418 మంది రివ్యూ కామెంట్స్ సేకరించారు. అనాలోచిత, స్వార్థపూరిత మానవ ప్రేరేపిత చర్యలతో వేడి గాలి తరంగాలు (హీట్ వేవ్), కరువుకాటకాలు, వరదలు ఆసాంతం పెరిగి వృక్ష జంతు జాతుల మరణాలు అధికం అవుతాయని తెలుస్తున్నది. దీనికి తోడుగా ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ప్రాంతాల మిలియన్ల మానవాళికి తీవ్ర ఆహార కొరత, నీటి ఎద్దడి, అనారోగ్యం, ఆకలి చావులు పెరుగుతాయని నివేదిక బాంబు లాంటి కఠిన వాస్తవాన్ని బహిర్గత పరిచింది. ఇలాంటి అవాంఛనీయ మార్పులను కట్టడి చేయడానికి కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, గ్రీన్ హౌజ్ వాయువులను కట్టడి చేయడం, పర్యావరణహిత ఇంధన వాడకాలను ప్రోత్సహించడం సత్వరమే చేపట్టాలి.

సుస్థిరాభివృద్ధి మార్గాలు:

వాతావరణ ప్రతికూల మార్పుల వల్ల కలిగే ప్రమాదాలను సరి చేయడం మన చేతుల్లో ఉండదని మరువరాదు. ఆరోగ్యకరమైన వాతావరణ మార్పులతో జీవరాశులకు కనీస అవసరాలైన ఆహారం, నీరు, గూడు, ఆరోగ్యం సమకూరి జీవవైవిధ్యం నెలకొంటుంది. మానవులు తమ పూర్వ ఆలోచనలకు స్వస్తి పలికి, వాతావరణ హిత సుస్థిరాభివృద్ధి మార్గాల్లో నడవాల్సి ఉంటుందని ఐరాస కూడా పట్టుబడుతోంది. విశృంఖల పట్టణీకరణ, సామాజిక అసమానతలు, ప్రకృతి విపత్తులు, మహమ్మారి ప్రళయాలు లాంటివి వాతావరణ మార్పులతో సన్నిహిత సంబంధాలను కలిగి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. శాస్త్రసాంకేతికతతో స్వదేశీ స్థానిక ఆలోచనలు జోడించి సుస్థిరాభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేయాల్సి ఉంటుందని, లేని యెడల భవిష్యత్తు అంధకారం అవుతుందని హెచ్చరిస్తున్నారు.

వాతావరణ ప్రతికూల మార్పుల నియంత్రణ:

ప్రపంచవ్యాప్తంగా 50 శాతానికి పైగా జనాభా నగరాలలో ఉండడంతో నగర వాతావరణ మార్పుల ప్రభావం, అనుసరణ, దుర్బలత్వాలను అంచనా వేయాల్సి ఉంటుంది. ప్రతికూల వాతావరణ మార్పులతో హీట్ వేవ్, తుఫానులు, కరువులు, వరదలు, సముద్ర మట్టాలు పెరిగితే మానవ జీవితాలు, జీవనోపాధి, ఆరోగ్యం, మౌళిక వనరులు, స్థిరాస్తులు, ఇంధన లభ్యత, ప్రజారవాణ లాంటివి ప్రభావితం అవుతూ పేదరికం, నిరుద్యోగం రాజ్యమేలుతాయి. వాతావరణ ప్రతికూల మార్పుల నియంత్రణకు హరిత పర్యావరణహిత గృహ నిర్మాణాలు, సురక్షిత నీటి సరఫరా, పునరుత్పాదక శక్తి వనరులు, పర్యావరణహిత ప్రజారవాణ నెలకొల్పవలసి ఉంటుంది. మానవ అనాలోచిత, స్వల్పకాలిక ప్రయోజన అవాంఛనీయ చర్యలతో ప్రకృతి విచ్ఛిన్నం, ప్రమాదకర జీవన విధానం, హరిత గృహ వాయు ఉద్గారాలు రోజురోజుకు పెరిగి మనిషి 'పెనెం లోంచి పొయ్యిలో పడుతున్నాడని' అర్థం చేసుకోవాలి. ప్రపంచ దేశాల మధ్య సమన్వయం, అవసరమైన ఆర్థిక వనరులు, సాంకేతిక పరిజ్ఞానం, రాజకీయ ధృడ సంకల్పం, సమర్థవంతమైన భాగస్వామ్యం లాంటివి మాత్రమే వాతావరణ సానుకూల మార్పులకు దోహదపడతాయి. వాతావరణ మార్పులతో భూగ్రహంతో పాటు సహజంగానే జీవరాశులు కూడా ప్రభావితం అవుతాయి.

భవిష్యత్తు తరాల మనుగడ కోసం?:

భూగ్రహంపై నెలకొని ఉన్న జనావాసాలకు చెందిన 3.6 బిలియన్ల ప్రజలు వాతావరణ మార్పులతో సతమతం కానున్నారు. శాస్త్రజ్ఞులు అధ్యయనం చేరిన 976 జీవులలో 47 శాతం వాతావరణ మార్పుల కారణంగా అంతరించే ప్రమాదపు అంచున నిలిచాయని, అన్ని భూగోళ భాగాలు ఉష్ణోగ్రత పెంపుకు లోనవుతున్నాయని తేలింది. వాతావరణ సానుకూల మార్పులు దర్శించడానికి అనేక సంవత్సరాల పాటు అవిచ్ఛిన్నంగా హరిత హిత చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఆకలి చావులు, పేదరికం, నిరుద్యోగం, అసమానతలు, మానసిక ఆరోగ్య సమస్యలు, ఇతర శారీరక అనారోగ్యాలను ఓడించడానికి వాతావరణ సానుకూల మార్పులను ఆశ్రయించాల్సిందే అని విశ్వ మానవాళి నమ్మాలి. మానవ ప్రేరేపిత దుశ్చర్యలతో ఇతర జీవరాశులు, పర్యావరణాలకు శాపంగా మారుతున్నాయని, భవిష్యత్తు తరాల ఆరోగ్యకర మనుగడకు ఆస్తిపాస్తులు మాత్రమే చాలవని, సానుకూల వాతావరణాన్ని ఇవ్వడం కూడా మన కనీస బాధ్యత అని ప్రగాఢంగా విశ్వసించాలి. వాతావరణ మార్పులతో నేల ఎడారీకరణ, అటవీ విస్తీర్ణం, పొడి నేలలు, పర్వతాలు, జీవవైవిధ్యం ప్రభావితం అవుతాయి.

అన్నీ తెలిసి బుద్ధిగా నడవనపుడు, దీపం ఉండగానే ఇల్లు సర్దుకోనపుడు, చేతులు కాలక ముందే ఆకులు పట్టుకోనపుడు మానవ ఉనికికే ప్రమాదం వాటిల్లడం తథ్యం. ఈ అత్యంత ప్రమాదకర పరిస్థితులను గమనించి, ప్రపంచ మానవాళి వాతావరణ ఆరోగ్యాన్ని కాపాడుతూ, భవిష్యత్తు తరాలకు నివాసయోగ్య భూగ్రహాన్ని బహుకరిద్దాం, శాస్త్రజ్ఞుల హెచ్చరికలకు అనుగుణంగా సమాధానాలను వెతికి, గుర్తించి ఆచరణలో పెడదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

2047 నాటికి భారత్ విశ్వగురువుగా, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అవతరిస్తుంది : శ్రీభగవంత్ ఖుబా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) హైదరాబాద్ పదో స్నాతకోత్సవం క్యాంపస్ లోని ఆడిటోరియంలో జరిగింది. కేంద్ర రసాయనాలు, ఎరువులు, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర మంత్రి శ్రీ భగవంత్ ఖుబా గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ ఫార్మాస్యూటికల్ రంగం సాధించిన విజయాలు, కోవిడ్ –19 మహమ్మారి సమయంలో భారతీయ ఫార్మాస్యూటికల్ రంగం పోషించిన పాత్ర వివరించారు. నిజ జీవిత అవసరాలను తీర్చడానికి పరిశోధన ఫలితాలు ఉపయోగపడాలని అన్నారు. ఉత్పత్తుల పారిశ్రామికీకరణ ప్రాధాన్యతను మంత్రి వివరించారు.

అమృత్ పాలనలో 2047 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 42 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ఈ దిశగా పని చేస్తున్నారని శ్రీ భగవంత్ ఖుబా అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని అన్న ధీమాను మంత్రి వ్యక్తం చేశారు.

విద్యార్థులను అభినందించిన కేంద్ర మంత్రి భారతదేశాన్ని ఒకప్పుడు బంగారు పక్షి అని పిలిచేవారని ఇప్పుడు అదే పక్షి విద్య, ఆధ్యాత్మిక, సంస్కృతి తదితర రంగాల్లో గతంలో మాదిరిగానే విశ్వ గురువుగా ప్రపంచాన్ని నడిపించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

నైపర్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ శశి బాలా సింగ్ స్వాగతం పలికారు. 16 ఏళ్ల స్వల్ప కాలంలోనే ఈ సంస్థ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో అడ్వాన్స్డ్ స్టడీస్, లెర్నింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎదిగిందన్నారు. పరిశోధన, పారిశ్రామిక ప్రాజెక్టులు, విద్యార్థుల ప్రతిభ వంటి అన్ని అంశాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించిన ఎన్ఐఆర్ఎఫ్ 2వ స్థానంలో నిలిచిందన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి శ్రీ. లారన్ ల్యాబ్స్ లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ సత్యనారాయణ చావా మాట్లాడుతూ ప్రతిష్టాత్మక సంస్థ పెంపొందించిన మూల విలువలు గౌరవిస్తూ దేశాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు. . గ్రాడ్యుయేట్లు నంత్ర ఖ్యాతిని ఇనుమడింప జేయాలని, భవిష్యత్ ప్రయత్నంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

స్నాతకోత్సవంలో మొత్తం 187 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. 25 మంది పీహెచ్ డీ, 162 మంది ఎంఎస్ (ఫార్మా), ఎంబీఏ (ఫార్మా) పట్టాలు స్వీకరించారు. యాదవ్ విశాల్ ఛయానాథ్ (ఎంసీ), అంకితా సాహెబ్రావ్ ఖైర్నార్ (పీఏ), టెంటు ప్రియా మౌనిక (పీసీ), కే కావ్య ప్రహర్ష (ఆర్టీ), రిమ్షా నూరీన్ (పీఈ), గిరాసే ప్రదీప్ నానాభావు (పీటీపీసీ), డోనా మోల్ సన్నీ (పీఎం), గుండేల్లి పనీషా (ఎండీ)లు బంగారు పతకాలు సాధించారు. . 2020–22 బ్యాచ్ కి గాను సఫియా సుల్తానాకు ఉత్తమ ఆల్ రౌండర్ స్టూడెంట్ గా డైరెక్టర్ మెడల్ లభించింది. నైపర్–హైదరాబాద్ చైర్మన్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు, పరిశ్రమకు చెందిన పలువురు సభ్యులు, అన్ని నైపర్ సంస్థల డైరెక్టర్లు , నైపర్–హైదరాబాద్ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రీతి ఆత్మహత్యాయత్నం వంద శాతం లవ్ జిహాద్ కేసే:బండి

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాజకీయ నాయకుల ప్రసంగాల్లో తప్పులు దొర్లడం కొత్తేమీ కాదు. ఒక మాట బదులు మరొక మాటని నాలుక కరుచుకున్న పొలిటీషియన్స్ ఎందరో ఉన్నారు. జరిగిన పొరపాటు చిన్నదే అయితే జనాలు నాలుగు రోజులు నవ్వి ఊరుకుంటారు. ఇక ప్రత్యర్థి పార్టీల నేతలు కొన్ని రోజులపాటు విమర్శించి ఊరుకుంటారు. కానీ పూర్తిగా అర్థం మారిపోయేలా మాట్లాడితే మాత్రం అభాసుపాలవ్వాల్సి ఉంటుంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌కి అచ్చంగా ఇలాంటి అనుభవమే ఎదురైంది. వరంగల్ మెడికల్ స్టూడెంట్ ప్రీతి ఆత్మహత్యాయత్నం ఘటనపై మాట్లాడుతూ.. ఆమె బ్రతికే ఉండగా ప్రాణం పోయిందంటూ బండి సంజయ్ తప్పులో కాలేశారు. ప్రీతి తల్లిదండ్రులను ఓదార్చే ప్రయత్నంలో ప్రీతి చనిపోయిందని మాట్లాడాంయన. ప్రీతి చనిపోయినందు వల్ల ఆ కుటుంబం బాధపడుతోందని అన్నారు. ఇది వంద శాతం లవ్ జిహాద్ కేసేనని, తెలంగాణలో ఇలాంటి కేసులు అడ్డగోలుగా మొదలయ్యాయని, హిందూ మతానికి సంబంధించిన అమ్మాయిలను వేధిస్తున్నారని అన్నారు. మాయ మాటలతో అమ్మాయిలను మోసం చేస్తున్నారని అనేక రోజులుగా బీజేపీ చెబుతోందని, ఇలాంటి కార్యక్రమాలకు ఇతర దేశాల నుంచి నిధులు వస్తున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించలేదని బండి సంజయ్ మండిపడ్డారు. బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియాలో ఆయనపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. వాస్తవానికి బండి సంజయ్ చెప్పినట్లు ప్రీతి చనిపోలేదు. ప్రీతి చావుబతుకుల మధ్య నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. హైదరాబాద్ నిమ్స్‌లో ఆమెకు వెంటిలేటర్‌పై చికిత్స అందుతోంది. న్యూరాలజీ, జనరల్ ఫిజీషియన్, కార్డియాజిస్టుతో కూడిన ఐదుగురు వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తున్నది. డాక్టర్ ప్రీతిని తమ దగ్గరకు తీసుకొచ్చేప్పటికే పలు అవయవాలు పనిచేయడం లేదని నిమ్స్ వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై ఎప్పటికప్పుడు మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ.. ఈ విషయంపై అవగాహన లేకనే లేక పొరపాటునో ప్రీతి చనిపోయిందని బండి సంజయ్ మాట్లాడడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. ఇందుకు సంబంధించిన సంజయ్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాస్త తెలుసుకొని అవగాహనతో మాట్లాడాలంటూ పలువురు నెటిజన్లు సూచిస్తున్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్నాయ్ కాస్త చూసుకొని మాట్లాడాలని ఓ యూజర్ చురకంటించాడు.

కారెం, జూపూడిల రాజకీయాలు ఇక సమాప్తమైనట్టేనా?

అమరావతి ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : రాజకీయాల్లో మూడేళ్ల కిందటి వరకు దూకుడుగా ఉన్న నాయకులు.. ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గం తరఫున పోరాటాలు. ఉద్యమాలు .. అంటూ నిత్యం మీడియాలో ఉన్న నాయకులు కారెం శివాజీ. జూపూడి ప్రభాకర్. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు.. ఇద్దరూ కూడా ఆ పార్టీలో ఉన్నారు. తర్వాత.. చంద్ర బాబు వారికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కారెంకు ఇచ్చారు.

ఇక ఎస్సీ కార్పొరేషన్లోనే ఫైనాన్స్ కమిషన్ పదవిని సృష్టించి జూపూడికి ఇచ్చారు. దీంతో ఇద్దరూ కూడా నాలుగున్నరేళ్లు టీడీపీ ప్రభుత్వంలో ఉంటూ.. హవా చలాయించారు. రాష్ట్ర వ్యాప్త పర్యటనలు.. అధికారులపై పెత్తనం కూడా చేశారు. అయితే.. ఇద్దరిలో ఒక్కరూ కూడా ఒక్క నియోజకవర్గం లో టీడీపీని గెలిపించుకోలేక పోయారు.

మొత్తం 29 ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాలు ఉంటే.. కొండపి మినహా.. ఎక్కడా టీడీపీ గెలవలేకపోయింది. ఈ సీటు కూడా వ్యక్తిగత హోదాలో డోలా బాల వీరాంజనేయస్వామి విజయం దక్కించుకున్నారు.

ఇక్కడ చిత్రం ఏంటంటే..పార్టీ ఓడిపోగానే.. ఈ ఇద్దరు ఎస్సీ సామాజికోద్ధరణ నాయకులు కూడా వెంటనే వైసీపీ పంచన చేరిపోయారు. ప్రస్తుతం ఏవో చిన్నచిన్న పదవుల్లో ఉన్నా.. ఎక్కడా వారి మాట వినిపించడం లేదు.అప్పుడప్పుడు.. జూపూడి అయినా.. కనిపిస్తున్నారు కానీ కారెం అసలు అడ్రస్లేకుండా పోయారు. ఇక ఈ ఇద్దరు నేతలకు కూడా ఎస్సీ సామాజిక వర్గంలోనూ ఎక్కడా సానుకూల వాతావరణం కనిపించడం లేదు.ఏ ఎండకు ఆగొడుగు పడతారనే పేరున్న ఈ ఇద్దరు నాయకులు ఒకప్పుడు ప్రభావం చూపించారేమో.. కానీ ఇప్పుడు మాత్రం ఆయా సామాజిక వర్గాల్లోనూ ప్రభావం చూపించలేకపోతున్నారు అని అంటున్నారు .

దీంతో కారెం జూపూడి రాజకీయాలు ఇక సమాప్తమైనట్టేనని అంటున్నారు పరిశీలకులు. ఏదేమైనా.. నిబద్ధతలేని అడుగులు.. ఏఎండకు ఆ గొడుగు పట్టే విధానాల్లో తలమునకలైన తీరే.. వీరిని రాజకీయంగా ఎటూ కాకుండా చేసిందనే వాదన మాత్రం వినిపిస్తోంది.

ఎమ్మెల్సీ నామినేషన్‌కు చిల్లర నాణాలు..అధికారులకు చుక్కలు

విశాఖపట్నం ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైంది. తెలంగాణతో పోలిస్తే.. ఏపీలో పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ ఖాళీల్ని భర్తీ చేస్తూ కేంద్ర ఎన్నిక సంఘం నోటిఫికేషన్ జారీ చేయటం తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివిధ విభాగాల ఖాళీల నేపథ్యంలో అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల వారు.. ఇండిపెండెంట్లు బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో నామినేషన్ల జోరు మొదలైంది.

ఇదిలా ఉంటే తాజాగా విశాఖపట్నం కలెక్టరేట్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. తాజాగా ఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు వచ్చారు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎన్. రాజశేఖర్. పట్టభద్రుడైన అతడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేసేందుకు విశాఖ కలెక్టరేట్ కు వచ్చాడు. అతగాడు శ్రీముఖ లింగం దేవాలయ ప్రధాన అర్చకుడిగా పని చేస్తుంటాడు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు డిసైడ్ అయిన ఆయన.. నామినేషన్ వేసేందుకు విశాఖ కలెక్టరేట్కు వచ్చాడు. నామినేషన్ డిపాజిట్ కట్టేందుకు రూపాయి.. రెండు.. ఐదు రూపాయిల నాణెల్ని తనతో పాటు పెద్ద మూట కట్టుకొచ్చాడు. ఆ చిల్లర మొత్తాన్ని చూసి షాక్ తిన్న సిబ్బంది.. తప్పనిసరి పరిస్థితుల్లో నాణెల్ని కుప్పగా పోసి లెక్కించటం మొదలుపెట్టారు. మొత్తం నలుగురు సిబ్బందితో కలిసి చిల్లర మొత్తాన్ని లెక్కించటం మొదలుపెట్టారు. నాలుగు గంటల పాటు చిల్లర మొత్తాన్ని లెక్కించిన తర్వాత తీసుకొచ్చిన మొత్తం రూ.6 వేలుగా తేల్చారు. నామినేషన్ డిపాజిట్ కింద కట్టాల్సిన రూ10వేలకు రూ.6 వేలు ఉండటంతో మిగిలిన రూ.4 వేలు చెల్లించారు. దీంతో ఆయన నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేసరికి కిందా మీదా పడిన పరిస్థితి. ఇలాంటి నామినేషన్లు ఒకట్రెండు వస్తే చాలు.. తమ పని అయిపోయినట్లే అంటూ వాపోవటం గమనార్హం.

అక్కడ కుక్కలు పట్టి హైదరాబాద్‌లో వదిలారా?

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ వ్యాప్తంగా కుక్కల భయం పట్టుకుంది. ఎక్కడ శునక సమూహం కనిపించినా జనం భయాందోళనకు గురవుతున్నారు. అవి ఎక్కడ దాడి చేస్తాయోనని దూరంగా ఉంటున్నారు. ఈమధ్య కాలంలో కుక్కలు ఇరిటేట్ అవుతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వెటర్నరీ వైద్యులు చెబుతుండడం మరింత ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు పశువైద్య సిబ్బంది నిబంధనలు ఉల్లంఘించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గజ్వేల్ కు చెందిన కుక్కలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరంలో వదిలారని కొందరు తాజాగా ప్రచారం చేస్తున్నారు. ఇటీవల అంబర్ పేటలో దాడి చేసిన కుక్కలు అలా వదిలేసినవేన్న వార్తలు గుప్పుమంటున్నాయి.. గజ్వేల్ లోని సీఎం ఫాంహౌస్ ప్రాంతంలో ఉన్నవారి బాగుకోసం వెటర్నరీ సిబ్బంది ఇలా చేశారంటూ ఓ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో మీడియాలో చక్కర్లు కొడుతోంది.

నగరంలోని అంబర్ పేటలో ఓ బాలుడిపై దాడి చేసిన కుక్కల ఘటన ఇప్పటికీ ఎవరూ మరిచిపోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో కుక్కల బెడద తీర్చాలని తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వానికి వినతిపత్రాలు అందిస్తున్నారు. అయితే రోజుకు ఏదో మూలన కుక్కల దాడిలో గాయపడుతూనే ఉన్నారు. ఈ తరుణంలో కొందరు పశువైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిందిపోయిన నిబంధనలు ఉల్లంఘిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమవుతున్నారని ఆరోపణలు అంటున్నారు.సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని గజ్వేల్ లో కుక్కల బెడద తీర్చాలని పాలకులు పశువైద్య శాఖను ఆదేశించారని... అయితే జీహెచ్ఎంసీకి చెందిన వెటర్నరీ సిబ్బంది గత ఏడాది జూలైలో సీఎం ఫాంహౌస్ ఏరియాలో మూడు రోజుల పాటు వేట కొనసాగించి కుక్కలను పట్టుకున్నారని... ఈ ప్రాంతంలోని దాదాపు 200 కుక్కలను పట్టుకొని సిటీలోని పలు ప్రాంతాల్లో వదిలేసినట్లుగా ఒక ప్రచారం తాజాగా సాగుతోంది. అయితే ఇది ప్రచారమా? లేక నిజమా? అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. ప్రతిపక్షాలు మాత్రం ఇదే ఆరోపణలు చేస్తున్నాయి.. హైదరాబాద్ లో కుక్కలను తెచ్చి వదిలేయడంతోనే పలు ప్రాంతాల్లో కుక్కలు రెచ్చిపోతున్నాయని అంటున్నారు. గజ్వేల్ లో చల్లటి వాతావరణం మధ్య పెరిగిన కుక్కలు సిటీలో వదిలేయడం ద్వారా అవి ఇరిటేట్ అయిన మనుషులపై దాడికి పాల్పడుతున్నాయని కొందరు ప్రచారం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం.. కుక్కల బెడత నివారణకు మూగ జీవాల రక్షణ సంక్షేమ బోర్డు మార్గదర్శకాల ప్రకారం పట్టుకున్న కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేయాలి. అలాగే సంతానోత్పత్తి లేకుండా చేయాలి. తిరిగి వాటిని అదే ప్రాంతంలో వదిలేయాలి. కానీ వెటర్నరీ సిబ్బంది మాత్రం అలా చేయకుండానే గజ్వేల్ కు చెందిన కుక్కలను సిటీలోని హిమాయత్ నగర్, పేట కొండాపూర్ పటాన్ చెరు అంబర్ పేట శేర్ లింగంపల్లి లాంటి ప్రాంతాల్లో సుమారు 86 కుక్కలను వదిలేసినట్లుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల అంబర్ పేట లో బాలుడిపై దాడి చేసిన కుక్కులు గజ్వేల్ కు చెందినవేనని అంటున్నారు. అయితే దీనిపై అధికారులు మాత్రం ఇంతవరకూ ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. కుక్కలను వదిలేశారా? అన్న దానిపై వివరణ ఇవ్వలేదు.ఇదిలా ఉండగా అంబర్ పేట ప్రాంతంలో 59 వీధి కుక్కలు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిలో 35ను పట్టుకున్నట్లు సమాచారం. మరికొన్నింటి కోసం వేట సాగిస్తున్నారు. అయితే ఈ వేట కొనసాగించి కుక్కల బెడతను తీరుస్తారా? లేక రెండు మూడురోజుల పాటు హడావుడి చేసి వదిలేస్తారా? అని అంటున్నారు. ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ సమస్యకు పరిష్కారం కనుక్కోవాలని అంటున్నారు.

టిప్పర్ బీభత్సం.. ఒకరు మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం..

చిత్తూరు, ఫిబ్రవరి 25: చిత్తూరులో జిల్లాలోని కార్వేటినగరంలో టిప్పర్ లారీ బీభత్సం సృష్టించింది.

రోడ్డు పక్కన ఉన్నవారిపైకి టిప్పర్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 20 మందికి పైగా గాయాలు కాగా.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ సునీత అనే యువతి మృతి చెందగా.. ఉదయ్, వెన్నెల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.

నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన టిప్పర్ డ్రైవర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని గ్రామస్తులు ధర్నాకు దిగారు.

ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సద్దుమనిగించేందుకు యత్నించారు.

డ్రైవర్‌ను అరెస్ట్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ఏప్రిల్ 2022-జనవరి 2023 కాలంలో 16% వృద్ధితో 698.25 మిలియన్ టన్నులకు చేరుకున్న బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:భారత దేశీయ బొగ్గు ఉత్పత్తి గత కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన వృద్ధిని కనబరుస్తోంది. బొగ్గు ఉత్పత్తి 2019–20లోని 730.87 ఎం.టి. (మిలియన్ టన్నులు) నుంచి 2021–22లో 778.19 ఎం.టి.లకు పెరిగింది,

ఈ కాలంలో 6.47% వృద్ధి సాధ్యమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022–23లో, బొగ్గు ఉత్పత్తిలో వేగం మరింత పెరిగింది. ఏప్రిల్ 2022 నుంచి జనవరి 2023 మధ్య కాలంలో 698.25 ఎం.టి. ఉత్పత్తితో, దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 16% పైగా ఆకర్షణీయమైన వృద్ధిని నవోదు చేసింది. అంతకుముందు సంవత్సరం ఇదే కాలంలో ఇది 601.97 ఎం.టి.లుగా ఉంది. ఇదే కాలంలో, కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఉత్పత్తి కూడా దాదాపు 15.23% పెరిగి 478.12 ఎం.టి.ల నుంచి 550.93 ఎం.టి.లకు చేరుకుంది. దేశీయంగా విద్యుత్ వినియోగం నిరంతరంగా పెరుగుతుడడం, బొగ్గు డిమాండ్ కూడా భారీగా పెరిగింది. ఈ డిమాండ్‌ను తీర్చడానికి మన దేశం బొగ్గు దిగుమతులు కూడా చేసుకుంటోంది. ఇప్పుడు, దేశీయంగా పెరిగిన బొగ్గు ఉత్పత్తి పెరగడం వల్ల దిగుమతులు తగ్గాయి.

ఎఫ్‌వై25 నాటికి 1.31 బి.టి. (బిలియన్ టన్నులు) బొగ్గు ఉత్పత్తి, ఎఫ్‌వై30 నాటికి 1.5 బి.టి. ఉత్పత్తి లక్ష్యాన్ని బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించింది. కొత్త బొగ్గు గనులను ప్రారంభించడానికి, ప

స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఇని స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్ నెస్ వర్కింగ్ పేపర్ ను విడుదల చేసిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:2020 జనవరిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కోవిడ్ -19ను ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించడానికి చాలా ముందు, మహమ్మారి నిర్వహణ సంబంధిత వివిధ అంశాలపై అంకితభావంతో దృష్టి సారించే ప్రక్రియలు నిర్మాణాలు రూపొందించబడ్డాయి. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం కోవిడ్ -19ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఒక సమగ్ర ప్రతిస్పందన వ్యూహాన్ని అవలంబించడం ద్వారా 'హోల్ ఆఫ్ గవర్నమెంట్' - 'హోల్ ఆఫ్ సొసైటీ' విధానాన్ని క్రియాశీలంగా, ముందస్తుగా, గ్రేడింగ్ పద్ధతిలో అవలంబించింది. వ్యాక్సినేషన్ వల్ల ఆర్థిక ప్రభావం, సంబంధిత అంశాలపై 'ది ఇండియా డైలాగ్' సెషన్ లో వర్చువల్ గా ప్రసంగించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ విషయాన్ని వెల్లడించారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ఇన్ స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్ నెస్ , యూఎస్ -ఆసియా టెక్నాలజీ మేనేజ్ మెంట్ సెంటర్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

'హీలింగ్ ది ఎకానమీ: భారత వ్యాక్సినేషన్, సంబంధిత అంశాలపై ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయడం' పేరుతో స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఇని స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్ నెస్‌రూపొందించిన వర్కింగ్ పేపర్ ను కూడా శ్రీ మాండవీయ ఈ సందర్భంగా విడుదల చేశారు.

వైరస్ వ్యాప్తిని నిరోధించే చర్యగా కంటైన్మెంట్ పాత్రను ఈ పత్రం చర్చిస్తుంది. వైరస్ ను కట్టడి చేయడంలో టాప్-డౌన్ విధానానికి భిన్నంగా, బాటమ్ -అప్ విధానం కీలకమని ఇది హైలైట్ చేస్తుంది. కాంటాక్ట్ ట్రేసింగ్, మాస్ టెస్టింగ్, హోం క్వారంటైన్, అవసరమైన వైద్య పరికరాల పంపిణీ, ఆరోగ్య మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం, కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో భాగస్వాముల మధ్య నిరంతర సమన్వయం వంటి క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు వైరస్ వ్యాప్తిని అరికట్టడమే కాకుండా ఆరోగ్య మౌలిక సదుపాయాలను పెంచడంలో సహాయపడ్డాయని స్టాన్ ఫోర్డ్ నివేదిక పేర్కొంది.

కంటైన్మెంట్, రిలీఫ్ ప్యాకేజీ, వ్యాక్సిన్ అడ్మినిస్ట్రేషన్ అనే మూడు అంశాలను ఇది వివరిస్తుంది. కొవిడ్-19 వ్యాప్తిని అరికట్టడం, జీవనోపాధిని కొనసాగించడం, వైరస్ కు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంపొందించడం ద్వారా ప్రాణాలను కాపాడటంలో, ఆర్థిక కార్యకలాపాలను నిర్ధారించడంలో ఈ మూడు చర్యలు కీలకమని పేర్కొంది.

మునుపెన్నడూ లేని స్థాయిలో దేశవ్యాప్త వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా భారతదేశం 3.4 మిలియన్లకు పైగా ప్రాణాలను కాపాడగలిగిందని వర్కింగ్ పేపర్ పేర్కొంది. వర్కింగ్ పేపర్ ప్రకారం, వ్యాక్సినేషన్ ప్రచారం ఎల్లప్పుడూ ప్రాణాలను కాపాడటంపైనే సాగింది.కాగా, ఇది 18.3 బిలియన్ అమెరికన్ డాలర్ల నష్టాన్ని నివారించడం ద్వారా సానుకూల ఆర్థిక ప్రభావాన్ని ఇచ్చింది. వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ ఖర్చును పరిగణనలోకి తీసుకున్న తర్వాత దేశానికి 15.42 బిలియన్ డాలర్ల నికర ప్రయోజనం లభించింది.

దేశ ప్రజల ప్రయత్నాలను ప్రశంసించిన డాక్టర్ మాండవీయ, కొవిడ్ పై పోరాటంలో ప్రభుత్వానికి, ఇతర భాగస్వాములకు సహకరించిన పౌరులకు ఈ విజయంలో ఎక్కువ భాగం ఘనత ను ఇచ్చారు. ప్రధాని ముందస్తు లాక్డౌన్ నిర్ణయాన్ని కీలక మలుపుగా అభివర్ణిస్తూ,

కోవిడ్-19ను ఎదుర్కోవడానికి టెస్ట్- ట్రాక్ - ట్రీట్ - వ్యాక్సినేషన్ - కోవిడ్ సముచిత ప్రవర్తన (క్యాబ్) అమలుకు కట్టుబడి ఉండటం, వేగవంతమైన ,బలమైన సంస్థాగత ప్రతిస్పందనను అందించడం అనే ఐదు అంచెల వ్యూహంలో కమ్యూనిటీ ప్రతిస్పందనను ఉపయోగించుకోవడానికి ఇది ప్రభుత్వానికి సహాయపడిందని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు.

భాగస్వాముల మధ్య బలమైన సహకారం అవసరాన్ని పునరుద్ఘాటిస్తూ,కోవిడ్ సంబంధిత పడకలు, మందులు, లాజిస్టిక్స్ అంటే ఎన్ -95, పిపిఇ కిట్లు, మెడికల్ ఆక్సిజన్ పరంగా ఆరోగ్య మౌలిక సదుపాయాలను పెంచడం, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో మానవ వనరులను పెంచడం ,ఈ సంజీవని టెలిమెడిసిన్ సర్వీస్, ఆరోగ్య సేతు, కోవిడ్ -19 ఇండియా పోర్టల్ వంటి డిజిటల్ పరిష్కారాలను మోహరించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని డాక్టర్ మాండవీయ చెప్పారు. నిర్వహించిన 917.8 మిలియన్ల పరీక్షల కంటే అపూర్వమైన రేటుతో టెస్టింగ్నా్ఫ్రాస్ట్రక్చర్ ను పెంచడానికి సమాన ప్రాధాన్యత ఇచ్చినట్టు, వైరస్ వేరియంట్లను పర్యవేక్షించడానికి జీనోమిక్ సర్వైలెన్స్ కోసం 52 ల్యాబ్ల నెట్వర్క్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ, ''ఈ వేగాన్ని పెంచుకుంటూ, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్ ను ప్రారంభించింది, 97% మొదటి మోతాదు , 90% రెండవ మోతాదు కవరేజీని పొందింది, అర్హులైన లబ్ధిదారులకు మొత్తం 2.2 బిలియన్ మోతాదులను ఇచ్చింది. ఈ డ్రైవ్ అందరికీ సమానమైన కవరేజీపై దృష్టి సారించింది, కాబట్టి పౌరులందరికీ వ్యాక్సిన్లను ఉచితంగా అందించారు. 'హర్ ఘర్ దస్తక్', మొబైల్ వ్యాక్సినేషన్ బృందాలు, కో-విన్ వ్యాక్సిన్ మేనేజ్మెంట్ ప్లాట్ఫామ్ ప్రారంభం వంటి ప్రచారాలు, డిజిటల్ సాధనాలను చివరి మైలు డెలివరీని నిర్ధారించడానికి ఉపయోగించుకున్నారు. లక్ష్యంగా ఉన్న సమాచారం, విద్య కమ్యూనికేషన్ ద్వారా సమాజంలో భయాలను పోగొట్టడం, తప్పుడు సమాచారం ఇన్ఫోడెమిక్‌లను సమర్థంగా నిర్వహించడం మహమ్మారి నిర్వహణ విజయానికి దోహదపడిన అంశాలని కేంద్ర మంత్రి వివరించారు.

వ్యాక్సినేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు దాని ఖర్చు కంటే ఎక్కువ ఉండడం విశేషమని నివేదిక తెలిపింది. టీకాను కేవలం ఆరోగ్య జోక్యంగా గాకుండా స్థూల ఆర్థిక స్థిరీకరణ సూచికగా పరిగణించాలని సూచించింది. "వ్యాక్సినేషన్ ద్వారా రక్షించబడిన ప్రాణాల మొత్తం జీవితకాల సంపాదన (వర్కింగ్ ఏజ్ గ్రూప్) 21.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది'' అని వర్కింగ్ పేపర్ హైలైట్ చేసింది. స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం నివేదిక ప్రకారం, "ఈ అన్ని వ్యాక్సిన్ల (కోవాగ్జిన్ అండ్ కోవిషీల్డ్) అభివృద్ధి వైరస్ హానికరమైన దాడితో పోరాడటానికి దేశానికి సహాయపడింది పెద్ద సంఖ్యలో ప్రజలకు టీకాలు వేయడమే కాకుండా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారాన్ని కూడా తగ్గించింది".

పౌరుల కోసం ఉపశమన ప్యాకేజీలను ప్రశంసించిన డాక్టర్ మాండవీయ, "కేంద్ర, రాష్ట్ర ,జిల్లా స్థాయిలలో భాగస్వాముల మధ్య నిరంతర సమన్వయం కోవిడ్ -19 ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలకు ఉత్తేజాన్ని ఇచ్చింది" అన్నారు. బలహీన వర్గాలు, వృద్ధులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మహిళా పారిశ్రామికవేత్తలు తదితరుల సంక్షేమ అవసరాలను తీర్చడంతో పాటు వారి జీవనోపాధికి తోడ్పాటును అందించేందుకు ప్రభుత్వం ఈ ప్యాకేజీని ప్రకటించింది. ఎంఎస్ఎంఇ రంగానికి మద్దతు ఇవ్వడానికి ప్రారంభించిన పథకాల సహాయంతో, 10.28 మిలియన్ల ఎంఎస్ఎంఇ లకు సహాయం అందించామని, ఫలితంగా 100.26 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడిందని, ఇది జిడిపిలో 4.90% అని ఆయన అన్నారు.

మహమ్మారి సమయంలో ఆహార భద్రత కు భరోసా కల్పించినట్లు డాక్టర్ మాండవీయ పేర్కొంటూ, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై) వంటి కార్యక్రమాల గురించి తెలియజేశారు, వీటిని ఇది వర్కింగ్ పేపర్ లో కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. ఎవరూ ఆకలితో ఉండకుండా చూడటంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, 800 మిలియన్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలను పంపిణీ చేసిందని, దీని ఫలితంగా సుమారు 26.24 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడిందని నివేదిక తెలిపింది. అదనంగా, పిఎం గరీబ్ కళ్యాణ్ రోజ్గార్ అభియాన్ ప్రారంభం వలస కార్మికులకు తక్షణ ఉపాధి ,జీవనోపాధి అవకాశాలను అందించడంలో కూడా సహాయపడింది.

ఈ పథకం ద్వారా 4 మిలియన్ల మంది లబ్ధిదారులకు ఉపాధి లభించింది, దీని ఫలితంగా మొత్తం 4.81 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడింది. ఇది జీవనోపాధి అవకాశాలను కల్పించింది. పౌరులకు ఆర్థిక బఫర్ ను సృష్టించింది అని వర్కింగ్ పేపర్ అభిప్రాయపడింది.

డాక్టర్ మాండవీయ ఈ నివేదిక వెనుక ఉన్న మొత్తం పరిశోధకులు ,విషయ నిపుణుల కృషిని ప్రశంసించారు .కోవిడ్ -19 సంక్షోభానికి వ్యతిరేకంగా మన కీలక వ్యూహాలు తెచ్చిన ఆర్థిక ప్రభావం పరిమాణాన్ని అర్థం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ దీనిని చదవాలని కోరారు. భవిష్యత్తులో వచ్చే మహమ్మారులకు వ్యతిరేకంగా భాగస్వాములు సాయుధం కావడానికి ఇది సహాయపడుతుంది.

కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్, బలమైన రాజకీయ సంకల్పంతో పాటు శాస్త్రీయంగా మద్దతు ,సాక్ష్యాధారాల ఆధారంగా దేశం ప్రతిస్పందన , నిర్ణయాధికార చురుకుదనాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వ వ్యూహాలు దేశ వైవిధ్యాన్ని కూడా కలిగి ఉంటాయని ఇవి నిర్ధారించాయి, వేగంగా మారుతున్న పరిస్థితులకు తన ప్రతిస్పందనను విజయవంతంగా సమీకృతం చేశాయి. దాదాపు అన్ని కోవిడ్ వ్యాక్సిన్లు వాస్తవానికి వ్యాధిని తగ్గించే వ్యాక్సిన్లు అని, వ్యాధిని నిరోధించే వ్యాక్సిన్లు కావని పరిగణనలోకి తీసుకొని, ఆసుపత్రిలో చేరే రేట్లు ,ఇతర కారకాల వంటి సూక్ష్మాంశాలను చేర్చడానికి ఈ అధ్యయనాన్ని రేఖాంశ కోణంలో పొడిగించాలని ఆయన సిఫార్సు చేశారు.

స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ అమిత్ కపూర్, స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ యూఎస్-ఆసియా టెక్నాలజీ మేనేజ్మెంట్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రిచర్డ్ డాషర్ ఈ నివేదికను విడుదల చేశారు. ఆరోగ్య కార్యకర్తలు ,పౌరులకు ప్రాధాన్యతనిచ్చే వ్యాక్సినేషన్ డ్రైవ్ ను భారతదేశం విజయవంతంగా ప్రారంభించిందని, భారీ స్థాయిలో ,వైవిధ్యంతో దానిని నిర్వహించిందని బిఎంజిఎఫ్ ఇండియా కంట్రీ ఆఫీస్ డైరెక్టర్ శ్రీ హరి మీనన్ వంటి ముఖ్య వక్తలు నొక్కి చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని హార్వర్డ్ టిహెచ్ చాన్స్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ వి సుబ్రమణియన్ మాట్లాడుతూ, "కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ చురుకుదనం ఆకట్టుకుంటుంది, ప్రత్యేకించి దీనికి ఎటువంటి చారిత్రక ప్రాధాన్యత లేదు" అని అన్నారు. దీన్ని పిల్లలకు కూడా వర్తింపజేయవచ్చని ఆయన తెలిపారు. బయోసైన్స్, బయోఫార్మా రంగాల్లో భారత్ ఎదుగుతున్నదని హార్వర్డ్ యూనివర్సిటీ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ మార్క్ ఎస్పోసిటో అన్నారు.

ఈ విజయం ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఇతర సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి దాని వ్యూహాలను వర్తింపజేయవచ్చు. కోవిడ్ కాలంలో తీసుకున్న వివిధ కార్యక్రమాల ద్వారా చూపిన స్థితిస్థాపకత గురించి ప్రొఫెసర్ రిచర్డ్ డాషర్ వివరించారు. ప్రత్యక్ష ,పరోక్ష నిధుల ద్వారా 280 బిలియన్ అమెరికన్ డాలర్లు (ఐఎంఎఫ్ ప్రకారం) ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపింది .రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యాలను పెంచడానికి సహాయపడింది.

ఎపి క్యాబినేట్‌లో మార్పులకు జగన్ అడుగులు..

అమరావతి, ఫిబ్రవరి 25: మంత్రివర్గంలో స్వల్ప మార్పుల దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారా..రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మరికొన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని

యోచిస్తున్నారా.. గతంలో పార్టీ విధేయులకు పట్టం కడతానని ఇచ్చిన హామీ మేరకు కొత్త ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించబోతున్నారా..అని అంటే పార్టీ వర్గాల్లో అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న శాసనమండలి ఎన్నికల తరువాత సీఎం జగన్ తన కేబినెట్‌లో నలుగురుని తొలగించి ఆస్థానంలో మండలి నుండి మరో నలుగురికి అవకాశం కల్పించేదిశగా ఆలోచిస్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఆ నలుగురు ఎవరన్న ఉత్కంఠ ఇటు పార్టీలోనూ, అటు మంత్రివర్గంలోనూ నెలకొంది. అయితే, గత ఏడాది మంత్రివర్గాన్ని పూర్తిగా రద్దుచేసి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసిన సీఎం జగన్ ఎన్నికల వరకూ ఇదే టీం ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే, రాష్ట్రంలోని కొంత మంది మంత్రులపై తరచుగా ఫిర్యాదులు వస్తుండటం, మరికొంతమంది సీఎం జగన్ వేగాన్ని అందుకోలేక పోతుండటం తదితర కారణాలు వెరసి రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు చెందిన మంత్రుల్లో నలుగురిని మార్చాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే, ఆ నలుగురి స్థానంలో ఎమ్మెల్యేలు కాకుండా కొత్తగా మండలిలో అడుగుపెట్టబోతున్న ఎమ్మెల్సీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే మండలి అభ్యర్థుల ఎంపికలో బీసీ మార్కు చూపిన సీఎం జగన్ మంత్రివర్గ మార్పులు చేపడితే నాలుగు స్థానాల్లో రెండు స్థానాలు బీసీ సామాజికవర్గానికే ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరో రెండు స్థానాల్లో కాపు, కమ్మ సామాజికవర్గాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని ఆదిశగా ఆయన కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

నలుగురుకి మూడింది

2019 మే 30వ తేదీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సీఎం జగన్ జూన్ 8వ తేదీ 25 మంది మంత్రులతో తన కేబినెట్‌ను ఏర్పాటు చేశారు. ఆసందర్భంగా జరిగిన ప్రమాణ స్వీకార సభలో సీఎం జగన్ మాట్లాడుతూ, రెండున్నరేళ్లపాటు ఇదే టీం కొనసాగుతుందని, తరువాత మరికొంత మందికి అవకాశం కల్పించే క్రమంలో మరో రెండున్నరేళు ఎన్నికల టీంకు అవకాశం కల్పిస్తానని హామీ ఇవ్వడంతోపాటు గత ఏడాది ఏప్రిల్‌లో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. వాస్తవానికి రెండున్నరేళ్ల లోపే మార్పులు చేయాల్సినప్పటికీ మరో ఆరు నెలలు అదనంగా అవకాశం కూడా ఇచ్చారు. అయితే, గత ఏడాది ఏప్రిల్‌లో ఏర్పాటైన మంత్రివర్గం ఎన్నికల వరకూ పనిచేస్తుందని సీఎం జగన్ స్వయంగా చెప్పారు. అయితే, వారిలో కొంత మంది సీఎం జగన్ సూచించిన విధంగా ఎన్నికల వేగాన్ని అందుకోలేక పోవడం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కూడా ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం తదితర కారణాలు వెరసి రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రితోపాటు కోస్తాలోని అమరావతి రాజధాని పరిధిలో మరో మంత్రి, గోదావరి జిల్లాల పరిధిలో ఒకరు, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మరో మంత్రిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. శాఖల పరిధిలో వారు పట్టు సాధించకపోవడం ఆయా శాఖల పరిధిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుండటంతో సీఎం జగన్ ప్రత్యేకం గా ఆనలుగురినే తొలగించాలని నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. వాస్తవానికి మంత్రివర్గంలో మార్పులు చేసే ఆలోచన సీఎం జగన్‌కు లేనప్పటికీ కొంత మంది మంత్రుల పనితీరు ఆశించినస్థాయిలో లేకపోవ డంతో ఆయన ఆదిశగా నిర్ణయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

మండలి నుండే ఆ నలుగురు

గతంలో సీఎం జగన్ శాసన మండలి నుండి ఇద్దరికి మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. అయితే, వారిద్దరికి రాజ్యసభలో అవకాశం కల్పించి ఢిల్లికి పంపారు. దీంతో మండలి నుండి జగన్ కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మండలి ఎన్నికలకు సంబంధించి మార్చి 16వ తేదీ ఫలితాలు వెలువడనున్నాయి. ఈనేపథ్యంలో మంత్రివర్గంలో మార్పులు చేపట్టే క్రమంలో మండలి నుండే ఆనలుగురికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సీఎం జగన్ యోచిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న శాసనమండలి ఎన్నికల్లో 23 స్థానాలకు సంబంధించి మూడు ఉపాధ్యాయ, రెండు పట్టభద్రులు, 9 స్థానిక సంస్థల కోటాతోపాటు ఏడు ఎమ్మెల్యే, రెండు గవర్నర్ కోటాలో నామినేట్ చేయనున్నారు.

ఆలోచించండి ఆవిష్కరించండి, నూతన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయండి.. పరిశ్రమలు ఏర్పాటు చేయండి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:విద్యార్థులు వినూత్న ఆలోచనలతో నూతన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేసి పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. స్వావలంబన సాధించి భారత దేశాన్ని మరింత శక్తివంత దేశంగా అభివృద్ధి చేయడానికి కేంద్రం చేస్తున్న కృషికి పరిశోధనా సంస్థలు అంకుర సంస్థలు సహకరిస్తాయని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2023 ఫిబ్రవరి 24న జరిగిన పశ్చిమ బెంగాల్ విశ్వ భారతి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గురుదేవులు రవీంద్రనాథ్ ఠాగూర్ ని స్ఫూర్తిగా తీసుకుని స్పష్టమైన దృక్పథంతో జీవితంలో ఎదగడానికి విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. జీవిత లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తూ శతాబ్దాల నాటి భారతీయ సంప్రదాయాలు విలువలు పరిరక్షణకు దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.

శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగిస్తూ ఒక బృందంలో పని చేసి విజయం సాధించడానికి కృషి చేస్తూ విజయాలు చూసి గర్వపడకుండా, అపజయం ఎదురైనప్పుడు కుంగిపోకుండా ముందుకు సాగాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విచ్చలవిడితనం అపజయాలకు, సమతాల్యత విజయానికి కారణం అవుతాయన్నారు. విద్యార్థులు అహంకారానికి దూరంగా ఉండాలన్నారు. " వ్యక్తిత్వం,జ్ఞానం, సంపదకు సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలి. భారతదేశ ప్రగతి పథంలో యువత పాత్ర కీలకంగా ఉంటుంది. మీరు ఎంత బలవంతులు అయితే మన దేశం అంత బలపడుతుంది" అని అన్నారు.

విద్యార్థులు ఎక్కడికి వెళ్లినా విశ్వభారతి పరిమళాన్ని వెదజల్లాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఉద్బోధించారు, విశ్వ భారతి విశ్వవిద్యాలయం అభివృద్ధిని విద్యార్థులు తమ నైతిక కర్తవ్యంగా పరిగణించాలని సూచించారు. విశ్వభారతి విశ్వవిద్యాలయం గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ తాత్విక వారసత్వం అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జ్ఞానం,ప్రతిభకు విశ్వవిద్యాలయం నిదర్శనం అని అన్నారు. " భారతీయ , ప్రపంచ విజ్ఞాన రంగాల అద్వితీయ సమ్మేళనం విశ్వభారతి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్ఞాన ప్రవాహాన్ని భారతీయ ఆలోచనలోకి విశ్వభారతి సమ్మిళితం చేస్తుంది. మొత్తం ప్రపంచానికి జ్ఞానోదయం చేస్తుంది, "అని ఆయన అన్నారు.

గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయవాదం, సార్వత్రిక మానవతావాదం గురించి విద్యార్థులకు రక్షణ శాఖ మంత్రి వివరించారు.గొప్ప తత్వవేత్త అయిన రవీంద్రనాథ్ ఠాగూర్ తన ఆలోచనలు, తత్వశాస్త్రం, విలువలతో భారతీయ సమాజాన్ని, రాజకీయాలను ప్రభావితం చేశారు అని అన్నారు. శతాబ్దాలుగా భారత జాతీయవాదం సహకారం, మానవ సంక్షేమ భావనపై ఆధారపడి ఉందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. . "భారత జాతీయవాదం సాంస్కృతికమైనదిగాని ప్రాదేశికమైనది కాదు. భౌగోళిక అంశాలతో సంబంధం లేకుండా దేశం చైతన్యవంతంగా ముందుకు సాగుతుంది. ప్రజా సంక్షేమం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. భారత జాతీయవాదం ప్రత్యేకవాదం అందరినీ కలుపుకొని పోతూ సార్వత్రిక సంక్షేమం స్ఫూర్తితో పనిచేస్తుంది. భారత జాతీయవాదానికి విశ్వభారతి సూచిక" అని అన్నారు.

పారిశ్రామిక అభివృద్ధి, దేశాభివృద్ధికి ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం అత్యంత అవసరమని గురుదేవులు రవీంద్రనాథ్ ఠాగూర్ భావించారని పేర్కొన్న శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఆయన దార్శనికతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన కాలంలో శ్రీ ఠాగూర్ భవిష్యత్తు ఎలా ఉంటుంది అన్న అంశంపై స్పష్టమైన అవగాహనతో వ్యవహరించారన్నారు. ఆ దార్శనికత ఫలితంగా నేడు భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం ద్వారా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్న రక్షణ శాఖ మంత్రి , 'మేకింగ్ ఇన్ ఇండియా, మేకింగ్ ఫర్ ది వరల్డ్' దేశ విధానమన్నారు.' ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం గుర్తింపు పొందింది. ప్రముఖ పెట్టుబడి సంస్థ మోర్గాన్ స్టాన్లీ తాజా నివేదిక ప్రకారం, రాబోయే 4-5 సంవత్సరాల కాలంలో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. 2047 నాటికి మనం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధిస్తుంది అన్న నమ్మకం నాకుంది. ఇది గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నిజమైన నివాళి అవుతుంది" అని ఆయన అన్నారు.

సామాజిక పరివర్తన, మహిళా సాధికారత మరియు కుల వివక్ష నిర్మూలన వంటి అంశాలపై రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలోచనలు ప్రస్తావించిన శ్రీ సింగ్ ఈ ఆలోచనలు స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ సంగీతం, రచనలు భారతీయత నిండిన సారాంశమైన జ్ఞానాన్ని ప్రసరింపజేస్తాయని ఆయన అన్నారు.

గొప్ప తత్వవేత్త అయిన వారి రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యా సంబంధిత ఆలోచనలు నేటికీ మార్గదర్శక కాంతిగా పనిచేస్తాయని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "సత్యాన్వేషణ , సామాజిక సంక్షేమాన్ని సాధించడానికి విద్య ఒక్కటే మార్గమని గురుదేవ్ విశ్వసించారు. కేవలం నేర్చుకుంటే సరిపోదు. నేర్చుకున్న విద్య సమాజ హితానికి ఉపయోగపడాలని రవీంద్రనాథ్ ఠాగూర్ అభిప్రాయపడ్డారు. పాశ్చాత్య విద్యా విధానంలో ఒక ఉపాధ్యాయుడు 40-50 మంది విద్యార్థులకు విద్యను అందిస్తారు. దీనివల్ల విద్యార్థుల వ్యక్తిత్వం అభివృద్ధి చెందదు. భారతదేశంలో ప్రాచీన గురుకులంలో ఇటు వంటి వ్యవస్థ లేదు. నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, విద్యార్థుల నిష్పత్తి 1:5 గా ఉండేది అని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లల వ్యక్తిత్వ వికాసం, సరైన ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 ని ప్రభుత్వం రూపొందించింది''అని ఆయన అన్నారు.

వలసల నివారణలో ప్రభుత్వం విఫలం : బొజ్జా దశరథరామి రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 25:కర్నూలు పశ్చిమ ప్రాంతం నుండి వలసలు ఆపడానికి కావలసిన చర్యలు చేపడతాం అని ప్రభుత్వం పదేపదే చేసే ప్రకటనలకు, ఆచరణకు పొంతనలేదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి విమర్శించారు. శనివారం రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ? ఈ ప్రాంతం నుండి వలసల నివారణకు.. తలాపుననే ప్రవహిస్తున్న తుంగభద్ర నది ఆధారంగా లక్ష యాభై ఒక్క వేయి ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో ఎల్ఎల్ సి నిర్మాణం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. కానీ తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టు గత పది సంవత్సరాలుగా యాభై వేల ఎక

వైసీపీకి ఇక ఎంపీ విజయసాయిరెడ్డి అవసరం లేదా..

అమరావతి ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):వైసీపీలో ఆయన నంబర్-2 గా ఉంటూ వచ్చారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తర్వాత పార్టీలో ఏ పని చేయాలన్నా.. ఎవరికేం కావాలన్నా ఆయనే చూసుకునేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీలో పరిస్థితి ఉండేది. ఇంకా చెప్పాలంటే జగన్ దగ్గరికి వెళ్లాలన్నా.. ఎవరికైనా టికెట్లు, పదవులు కావాలన్నా మొదట ఆయన ఆశీస్సులు కావాల్సిందే. ఇవన్నీ నిన్న, మొన్నటి దాకా ఉన్న పరిస్థితులు. అయితే ఇప్పుడు సీన్ మొత్తం మారిపోయిందట. నంబర్-2 గా ఉన్న ఆయన పరిస్థితి పార్టీలో ఇప్పుడు దారుణాతి దారుణంగా ఉందట. ఒక్కరంటే ఒక్కరూ ఆయన్ను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడట. ఒకప్పుడు ఆయనకు వంగి వంగి దండాలు పెట్టే వైసీపీ శ్రేణులు.. ఇప్పుడు ఆయన్ను చూసి మరీ ఎదురెళ్తున్నారే కానీ పలకరించే పరిస్థితుల్లేవట. దీనంతటికీ కారణం ఒకే ఒక్క సంఘటన అని.. ఆ ఒక్క ఘటనతోనే ఆయన పరిస్థితి ఇలా తయారయ్యిందని వార్తలు గుప్పుమంటున్నాయి. ఇంతకీ ఎవరా నేత..? ఎందుకీ పరిస్థితి వచ్చింది..? అన్నది పరిశీలిస్తే ...వైసీపీలో నంబర్-2 అనేసరికి ఆయనెవరో ఇప్పటికే అందరికీ అర్థమయ్యే ఉంటుంది. ఆయన మరెవరో కాదండోయ్ ఎంపీ విజయసాయిరెడ్డే వైఎస్ ఫ్యామిలీకి అత్యంత సన్నిహితుడు. ముఖ్యంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి నమ్మిన బంటు. జగన్ పార్టీ పెట్టక ముందు నుంచే రైట్ హ్యాండ్‌గా ఉంటూ వస్తున్నారు. వైసీపీ ఆవిర్భావంలో సాయిరెడ్డి కీలక పాత్రే పోషించారు. అప్పట్లో పార్టీలో చేరికలు, ఎవర్ని ఎక్కడ్నుంచి పోటీ చేయించాలనే విషయాలన్నీ ఈయనే చూసుకునేవారట. పార్టీకి జగన్ నంబర్-1 అయితే ఆయన తర్వాత సాయిరెడ్డే అన్నట్లుగా మొదట్నుంచీ.. నిన్న మొన్నటి వరకూ వ్యవహరిస్తూ వస్తున్నారు. 2014 ఎన్నికలు తర్వాత ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 23 మంది ఎమ్మెల్యేలు, పలువురు ముఖ్యనేతలు వైసీపీని వీడినా ఈయన మాత్రం వైఎస్ ఫ్యామిలీపై విధేయతతోనే ఉన్నారు. కార్యకర్తలకు భరోసా ఇస్తూ.. అప్పట్లో వైసీపీ నేతలపై కేసులు నడిచినా సరే అన్ని విధాలుగా వారికి అండగా ఉంటూ వస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వ్యవహారాలన్నీ విజయ సాయే చూసుకునేవారు.ఎందుకో ఈ మధ్య..!2019 ఎన్నికల్లో వైసీపీ విజయానికి వైఎస్ జగన్ కంటే ఎక్కువగానే గ్రౌండ్ వర్క్ చేశారని ఆయన్ను దగ్గర్నుంచీ చూసిన వ్యక్తులు చెబుతుంటారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర బాధ్యతలు సాయిరెడ్డికి అప్పగించారు జగన్. వైసీపీ పార్లమెంటరీ నేతగా, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. వైసీపీలో ఇంత కీలకంగా ఉన్న వ్యక్తికి జగన్ ఝలక్ ఇచ్చారని ప్రచారం జరుగుతోంది. ఉత్తరాంధ్ర బాధ్యతలు బాబాయ్ వైవీ సుబ్బారెడ్డికి కట్టబెట్టారు జగన్. ఈ మార్పు ఏపీ రాజకీయాల్లో పెద్ద చర్చే జరిగింది. ఆ తర్వాత వైసీపీలో అత్యంత కీలకంగా ఉన్న సోషల్ మీడియా వింగ్ కూడా విజయసాయిరెడ్డి చేతుల్లో ఉండేవి. అయితే అనూహ్యంగా ఈ బాధ్యతల నుంచి కూడా ఆయన్ను తప్పించారు. వైసీపీలో కీలకంగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డికి అప్పగించారు. రీజనల్ కో ఆర్డినేటర్లను నియమించినా.. పార్టీ సమన్వయకర్త పదవి సజ్జలకే కట్టబెట్టింది అధిష్టానం. అటు ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతలు.. ఇటు సోషల్ మీడియా రెండూ సాయిరెడ్డికి దూరమయ్యాయి.

ఇవన్నీ పోగా మిగిలిన పార్టీ అనుబంధ విభాగాలకే పరిమితం చేశారు. ఈ బాధ్యతలు చేపట్టిన తర్వాత వైసీపీ ప్రధాన కార్యాలయంలో గట్టిగానే హడావుడి చేశారు కానీ ఆ తర్వాతే ఎందుకో సాయిరెడ్డి ప్రాధాన్యత తగ్గుతూ వచ్చిందని ఆయన అత్యంత సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకో ఆయనలో ఇదివరకున్న జోష్ కనిపించలేదు. అసలే ప్రాధాన్యత తగ్గుతున్న సమయంలో ఊహించని రీతిలోనే అధిష్టానం ఝలక్ ఇచ్చింది. సాయిరెడ్డి అధ్యక్షుడిగా ఉండే అనుబంధ సంఘాలకు బాధ్యులను అధిష్టానం నియమించింది. ఇలా ఫలానా వ్యక్తులకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఒక్కమాట కూడా చెప్పలేదట. పైగా సాయిరెడ్డి స్థానంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరుతో లిస్టులు విడుదలయ్యాయి. సీఎం జగన్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఈ నియామకాలు జరిగాయి. 13 జిల్లాల్లో యువజన, మహిళా, రైతు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, వైద్య, క్రిస్టియన్, మైనార్టీ, వాణిజ్య, స్టూడెంట్ విభాగాలకు అన్నింటికీ అధ్యక్షులను నియమించారు జగన్. ఇంత కీలక నియామకాలు జరుగుతున్నా నంబర్-2కు అస్సలు సమాచారమే లేదట. ఈ లిస్టులు చూసిన పార్టీ శ్రేణులు కంగుతిన్నాయట.

ఇదే అసలు కారణమా..?

ఈ మొత్తం వ్యవహారానికి కారణం ఒక్కటేనట. సినీ నటుడు నందమూరి తారకరత్న చనిపోయినప్పుడు రెండ్రోజులు పాటు హైదరాబాద్‌లో ఉండి అంత్యక్రియలు పూర్తయ్యే వరకూ అన్నీ తానై చూసుకున్నారు సాయిరెడ్డి. తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి విజయసాయిరెడ్డికి కుమార్తె వరుస అవుతుంది. సాయిరెడ్డి భార్య, చెల్లెలి కుమార్తే అలేఖ్యారెడ్డి. ఈ బంధుత్వంతో తారకరత్న చనిపోయారని తెలిసిన మరుక్షణం నుంచి అంత్యక్రియల వరకూ దగ్గరుండే చూసుకుని ఆ కుటుంబానికి అండగా ఉన్నారు. వాస్తవానికి ఈ విషయాన్ని ఎవరూ తప్పుబట్టడానికి లేదు. అయితే కొందరు వైసీపీ కార్యకర్తలు మాత్రం సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెట్టేశారు. ముఖ్యంగా.. నందమూరి కుటుంబ సభ్యుల్లో నందమూరి బాలకృష్ణ జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్‌తో రాసుకుపూసుకుని తిరిగారు. అన్నింటికీ మించి బాలయ్యపై పదే పదే పొగడ్తలు కురిపించడం లాంటి అంశాలు చర్చనీయాంశంగా మారాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే.. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు) వక్కనే కూర్చోని మాట్లాడుకోవటం, ఆ తర్వాత ప్రెస్‌మీట్‌కు ఇద్దరూ కలిసే రావడంతో వైసీపీలో పెద్ద చర్చకే దారితీసింది. ఇవన్నీ పక్కనెడితే.. చంద్రబాబును కారు దాకా వెళ్లి ఎక్కించడం లాంటి దృశ్యాలు వైసీపీలో మంటలు రేపుతున్నాయి. ఇదేంటి.. నిన్న, మొన్న దాకా ఉప్పు-నిప్పులా ఉన్న చంద్రబాబు, సాయిరెడ్డి ఇలా కలవడం వైసీపీ పెద్దల ఆగ్రహానికి కారణమైందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అందుకే సాయిరెడ్డికి తెలియకుండానే అనుబంధ సంఘాల వ్యవహారం అధిష్టానం కానిచ్చేసిందట. వాస్తవానికి సజ్జల ఎంట్రీ తర్వాత సాయిరెడ్డి స్థానం ఆయనకు వచ్చిందని ఎప్పట్నుంచో హడావుడి జరుగుతోంది.

ఆస్పత్రుల నిర్మాణాల పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ కోటేశ్వరరావు

అమరావతి, ఫిబ్రవరి 25: జిల్లాలో నాడు నేడు కింద చేపడుతున్న ఆస్పత్రుల నిర్మాణాల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సిహెచ్సి, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారులు, ఇంజనీర్ల తో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదోని, ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రులు, కోడుమూరు, ఆదోని పీహెచ్సి లను బలోపేతం చేసేందుకు చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జీజూబఎతిటఇ అధికారులను ఆదేశించారు. అలాగే 8 అర్బన్ హెల్త్ క్లినిక్స్, 354 విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాల పనులను కూడా వేగవంతం చేయాలని సంబంధిత శాఖల ఇంజనీర్లను ఆదేశించారు.. మరో 76 హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలకు ఎస్టిమేషన్ లను రూపొందించాలని సూచించారు. ఆదోని మెడికల్ కళాశాల, క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పనుల గురించి కలెక్టర్ జీజూబఎతిటఇ ఈఈ రాజ గోపాల్ రెడ్డితో ఆరా తీశారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్ వో రామ గిడ్డయ్య, డిసిహెచ్ఎస్ రాంజీ నాయక్, పంచాయితీ రాజ్ శాఖ ఎస్ ఈ సుబ్రమణ్యం, ఈ ఈ మద్దన్న, ఆర్ అండ్ బి ఎస్ ఈ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3 నుంచి పటాన్ చెరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు : ఎమ్మెల్యే జీఎంఆర్

మెదక్, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి 3, 4, 6 తేదీలలో పటాన్ చెరు కేంద్రంగా నియోజకవర్గస్థాయి మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మహిళా అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు 20 సంవత్సరాలుగా మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం మార్చి 3, 4, 6 తేదీలలో మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రెండు రోజులు మైత్రి క్రీడా మైదానంలో మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు వివిధ అంశాలలో క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 6వ తేదీన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో బహుమతుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులచే ఉపన్యాసాలు నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మహిళా ఉద్యోగులు, మహిళా ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో సంబరాలకు హాజరై దిగ్విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు లలితా సోమిరెడ్డి, రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్, మెట్టు రమాదేవి కుమార్ యాదవ్, ఎంఈఓలు, సెర్ప్ ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్‌పై సోనియాగాంధీ సంచలన ప్రకటన

రాయ్‌పూర్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: కాంగ్రెస్ ఎంపీ, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ రాజకీయాల నుంచి తప్పుకోవడం గురించి ప్రస్తావించారు. భారత్ జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ పూర్తికానుండటం సంతోషంగా ఉందని చెప్పారు. భారత్ జోడో యాత్రను పార్టీకి ఒక మేలి మలుపుగా ఆమె అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పార్టీ 85వ ప్లీనరీలో రెండవ రోజైన శనివారం ఆమె ప్రసంగిస్తూ... "భారత్ జోడో యాత్రతో నా ఇన్నింగ్స్ ముగుస్తుండటం చాలా సంతోషం కలిగిస్తోంది. దేశాన్ని ఒక మలుపు తిప్పిన యాత్ర ఇది. సామరస్యం, సహనం, సమానత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని ఈ యాత్ర రుజువు చేసిందని అన్నారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో 2004, 2009లో సాధించిన విజయాలు తనకెంతో సంతప్తినిచ్చాయని, కాంగ్రెస్ పార్టీని మలుపుతిప్పిన భారత్ జోడో యాత్రతో ఇన్నింగ్స్ ముగించాలనుకోవడం సంతోషాన్నిస్తోందని సోనియాగాంధీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, యావద్దేశానికి కూడా ఇది సవాలు వంటి సమయమని, దేశంలోని ప్రతి వ్యవస్థనూ బీజేపీ-ఆర్ఎస్ఎస్ తమ అధీనంలోకి తీసుకుని చిన్నాభిన్నం చేస్తున్న తరుణమని ఆరోపించారు. కొద్దిమంది వ్యాపారవేత్తలకు అనుకూలంగా వ్యవహరించడం దేశ ఆర్థిక పతనానికి కారణమవుతోందని అన్నారు.కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, అన్ని మతాలు, కులాలు, జెండర్ ప్రజల వాణిని ప్రతిబింబిస్తుందని, అందరి కలలను సాకారం చేస్తుందని అన్నారు. ప్రధానమంత్రి మోదీ, బీజేపీ ఈ దేశంలోని అన్ని వ్యవస్థలను తమ అధీనంలోకి తీసుకుంటున్నాయని ఆరోపించారు. బీజేపీ విదేశ్వాగ్ని రగులుస్తోందని, వైనారిటీలు, మహిళలు, దళితులు, గిరిజనులను టార్గెట్ చేసుకుంటోందని అన్నారు. రాజ్యాంగ నిర్దేశిత విలువలను ప్రభుత్వ చర్యలు కాలరాస్తున్నాయని చెప్పారు. మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించే లక్ష్యంతో కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్లీనరీ రెండో రోజు కార్యక్రమంలో 15,000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఇతర విపక్ష పార్టీలతో పొత్తులతో సహా 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని ఈ ప్లీనరీలో తీసుకోనున్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ సారథ్యంలో చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన తర్వాత తొలిసారి జరుగుతున్న ప్లీనరీ కావడంతో కాంగ్రెస్ సైతం భారీ అంచనాలు పెట్టుకుంది. మొదటి రోజు జరిగిన ప్లీనరీలో, పార్టీ టాప్ కౌన్సిల్ సీడబ్ల్యూసీకి ఎన్నికలు నిర్వహించ రాదని కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సీడబ్ల్యూసీ సభ్యులను నామినేట్ చేసే అధికారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు అప్పగించాలని కమిటీ నిర్ణయించింది.కాగా, భారత్ జోడో యాత్రతో తన రాజకీయ ఇన్నింగ్స్ ముగియనుందంటూ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

వలసల నివారణలో ప్రభుత్వం విఫలం : బొజ్జా దశరథరామి రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 25:కర్నూలు పశ్చిమ ప్రాంతం నుండి వలసలు ఆపడానికి కావలసిన చర్యలు చేపడతాం అని ప్రభుత్వం పదేపదే చేసే ప్రకటనలకు, ఆచరణకు పొంతనలేదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి విమర్శించారు. శనివారం రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ? ఈ ప్రాంతం నుండి వలసల నివారణకు.. తలాపుననే ప్రవహిస్తున్న తుంగభద్ర నది ఆధారంగా లక్ష యాభై ఒక్క వేయి ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో ఎల్ఎల్ సి నిర్మాణం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. కానీ తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టు గత పది సంవత్సరాలుగా యాభై వేల ఎకరాలకు కూడా నీరందించని విషయాన్ని ఆయన వివరించారు. ప్రాజెక్టుకు కేటాయించిన నీటి కంటే అదనంగా తుంగభద్ర నదిలో ప్రవహిస్తున్న ఈ నీటిని సద్వినియోగం చేసుకోవడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై పాలకుల నిర్లక్ష్యం ఈ ప్రాంతానికి శాపంగా మారిందని బొజ్జా ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సంవత్సరం సుమారు 600 టీఎంసీల తుంగభద్ర జలాలు శ్రీశైలం రిజర్వాయర్ చేరినప్పటికి, ఎల్ఎల్ సి ఆయకట్టులో సగానికి కూడా సాగునీరు అందంచలేకపోయారని తెలిపారు.

ఎల్ఎల్ సి ఆయకట్టుకు నీరందించకుండా, ఈ ప్రాజెక్టుకు తుంగభద్ర డ్యాంలో హక్కుగా ఉన్న నీటి నుండి 2 టిఎంసీలు తుంగభద్ర ఎగువ కాలువకు మళ్ళింపుకు జలవనరుల శాఖ ప్రతిపాదనలు చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.

పూర్తి స్థాయిలో ఎల్ఎల్ సి ఆయకట్టుకు నీరందించలేక, ఈ ప్రాజెక్టుకు హక్కుగా ఉన్న నీటిని ఇతర ప్రాజెక్టులకు మళ్ళించడం జలవనరుల శాఖ వైఫల్యం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఒక కరువు పీడిత ప్రాంత నీటి హక్కులను ఇంకొక కరువు పీడిత ప్రాంతానికి మళ్ళించే ప్రతిపాదనలతో కాలయాపన చేయడం, చేతులు దులుపుకోవడం మానేసి, కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధికి చేపట్టాల్సిన తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, ఆర్ డిఎస్ కుడి కాలువ లాంటి తదితర సాగునీటి వ్యవస్థల అభివృద్ధిపై పాలకులు దృష్టి కేంద్రీకరించి వలసలు ఆపాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు వైఎన్ రెడ్డి, ఏర్వ రామచంద్రా రెడ్డి, కోశాధికారి చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, సభ్యులు పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి, రామిరెడ్డి, రాఘవేంద్ర గౌడ్, భాస్కర్ రెడ్డి, ప్రజా సంబంధాల కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

బంజారాలకు అండగా ఉంటాం.. మంత్రి గంగుల కమలాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 25:త్యాగాలకు మారుపేరు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని, బంజారాలకు ఆరాధ్య దైవము సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని, బంజారాలకు ప్రభుత్వం అండదండగా ఉంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి కమలాకర్ అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక సప్తగిరి కాలనీ లోని సంత్ శ్రీ సేవాలాల్ మందిర స్థలంలో నిర్వహించిన ఉత్సవాలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ మహారాజ్ త్యాగాలకు ప్రతీక అని ధైర్యానికి మారుపేరు అని కొనియాడారు. దేశం కోసం బంజారాలు ప్రాణత్యాగాలు చేశారని అన్నారు.. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను భావితరాలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు..

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నామని.. జంతు హింస వద్దని, హిందూ ధర్మం కోసం దేశమంతా ప్రచారం చేసిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని మంత్రి తెలిపారు.బంజారాలు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర, భవన నిర్మాణం చేసుకునేందుకు గాను ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన రూ. 30 లక్షల కేటాయించి నట్లు వెల్లడించారు..ప్రొసీడింగ్స్ ను మంత్రి సభాముఖంగా బంజారా నాయకులకు అందజేశారు. ప్రస్తుతం ఇచ్చిన నిధులతో భవన నిర్మాణం ప్రారంభించాలని, ఇంకా అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. బంజారాలు నిర్వహించిన హోమం కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు.. డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్.. కార్పొరేటర్ దిండిగాల మహేష్.. చింతకుంట ఎంపిటిసి తిరుపతి నాయక్ ల తో కలిసి పాల్గొన్నారు.

2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గద్దె దించందమే లక్ష్యం

రాయ్‌పూర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని 2024 లోక్‌సభ ఎన్నికల్లో గద్దె దించేందుకు భావసారూప్యత కలిగిన పార్టీలతో సమర్థవంతమైన ప్రణ్మాన్నాయాన్ని ముందుకు తెచ్చేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైతే ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడేది లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 85వ ప్లీనరీలో రెండవ రోజైన శనివారనాడు ఆయన ప్రసంగిస్తూ, ఇవాల్టి సంక్లిష్ట పరిస్థితుల్లో దేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించగలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని స్పష్టం చేశారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం భాగస్వామ్య పార్టీలతో కలిసి దేశానికి సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు.''మరోసారి భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని తీసుకురావాలని మేము కోరుకుంటున్నాం. ప్రజా వ్యతిరేక, అప్రజాస్వామిక బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడమే ప్రధాన లక్ష్యం. దేశ ప్రజల సంక్షేమం కోసం పోరాడేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఇందుకోసం రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి త్యాగాలకైనా మేము సిద్ధం" అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఢిల్లీలో కూర్చున్న పాలకులు ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, వారిది పేదల వ్యతిరేక డీఎన్ఏ అనీ అన్నారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం రావాలని ఖర్గే పిలుపునిచ్చారు. తనను తాను 'ప్రధాన్ సేవక్'గా చెప్పుకుంటూ మిత్రుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని విమర్శించారు. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. అయితే కాంగ్రెస్ మాత్రం అందర్నీ ఐక్యం చేసేందుకు పాటుపడుతోందన్నారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, రాజ్యాంగ విలువలపై నిరంతర దాడి వంటి చర్యలను కేంద్రంలోని బీజేపీ తీసుకుందన్నారు. కాంగ్రెస్ ప్లీనరీని అడ్డుకునేందుకు పార్టీ కార్యకర్తల నివాసాలపై బీజేపీ దాడులు జరిపించిందని ఆరోపించారు. పలువురు కార్యకర్తలను అరెస్టు చేయించారని, వాటిని అన్నింటినీ ఎదుర్కొంటూనే కాంగ్రెస్ ప్లీనరీని తాము జరుపుతున్నామని చెప్పారు. దేశంలోని అన్ని సవాళ్లను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. భారత్ జోడో యాత్ర దేశానికి శుభోదయమని, వేలాదిమంది రాహుల్ గాంధీ యాత్రలో పాల్గొని, ఇప్పటికీ తమ హృదయాల్లో కాంగ్రెస్ పార్టీకి చెక్కుచెదరని స్థానం ఉందని చాటిచెప్పారని అన్నారు. యువతకు రాహుల్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. కాగా, రెండోరోజు ప్లీనరీలో భాగంగా రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన తీర్మానాలపై పార్టీ ప్రతినిధులు పలువురు ప్రసంగించారు. యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, పార్టీ వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ తదితర ప్రముఖులు రెండో రోజు ప్లీనరీలో పాల్గొన్నారు.

ఆహ్వానం



నీలిమ వి ఎస్ రావు కవిత్వం
అగ్రహ
పుస్తక ఆవిష్కరణ
26.2.2023 సాయంత్రం 5.30 గంటలకు
హార్వెస్ట్ టెండర్ రూట్స్ గట్టయ్య సెంటర్ ఖమ్మం
అధ్యక్షత ప్రసేన్ ❖ ఆవిష్కర్త తాటికొండాల నరసింహారావు ❖ తొలి ప్రతి స్వీకర్త వి. ఎస్. రావు
పుస్తక పరిచయం: శ్రీరామ్ పుప్పాల, ఫణిమాధవి కన్నోజు
ముఖ్య అతిథులు: మువ్వా శ్రీనివాసరావు, రవిమారుత్, వైష్ణవి శ్రీ, అనిల్ డాని, తగుళ్ళ గోపాల్, సరసిజ
ఆప్త వాక్యం: వంశీకృష్ణ, మువ్వా జయశ్రీ, సునంద పులిమళ్ళ, ఇబ్రహీం నిర్గుణ్, శ్రీనివాస్ సూఫీ, రూప రుక్మిణి
ఆహ్వానం: తోట సుభాషిణి
వందన సమర్పణ: తాళ్లూరి రాధ
నిర్వహణ: ఫణి మాధవి కన్నోజు, తోట సుభాషిణి, మువ్వా జయశ్రీ

శ్రీనివాస సేతు మూడవ దశ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : టీటీడీ ఈవో

తిరుపతి, ఫిబ్రవరి 25:శ్రీనివాస సేతు మూడవ దశ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తిరుమల, తిరుపతి దేవస్థానం ఈవో(ఎబిట ఇూ) ధర్మారెడ్డి సంబంధి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం టీటీడీ పరిపాలన భవనంలో తిరుపత మున్సిపల్ కమిషనర్ కుమారి అనుపమ అంజలితో కలిసి సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న దాదాపు ఆరు స్టీల్ గర్డర్ లను రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని ఏప్రిల్ 15వ తేదీ లోపు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రామానుజ సర్కిల్(ఖీజీఎజీనిబీతీజీ ఇ్తతీఇ్శీవ) నుంచి రేణిగుంట వైపు, తిరుచానూరు మార్కెటింగ్ యార్డ్ వరకు ఉన్న శ్రీనివాస సేతు(ఖతీతినితిలజీబజీ బవ

వాడ వాడలో మంత్రి పువ్వాడ

– మంత్రి దృష్టికి పలు సమస్యలు..వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం..

ఖమ్మం, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి): వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్ లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానిక నివాస ప్రజలు వివరించిన ఆయా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అదనపు మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి అదేశించారు. విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, డ్రెయిన్లు తదితర సమస్యలను ఉన్నట్లు స్థానికులు మంత్రి దృష్టికి తీస కొచ్చారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట కొత్త సైడ్ కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి సూచించారు.బైపాస్ రోడ్ నాగభూషణం కిరణం వద్ద గల ఇళ్ళ ప్రజలు పలు సమస్యలను వివరించారు. వంగి ఉన్న విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు తక్షణమే తొలగించాలని విద్యుత్ అధికారులను అదేశించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కల్యాణ లక్ష్మి, షాది ముభారక్, ఆసరా పెన్షన్లు, ఇతర అనేక సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అందాలనే ప్రజలను నేరుగా కలిసి అడిగి తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం తరువాత అంత వేగంగా ఖమ్మం దినదినాభివృద్ధి చెందుతోంది అని, ఖమ్మం నగరంలో ప్రజలకు నిత్యావసరం అయిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాట్లు చేశామని, ఇటీవలే రూ.180 కోట్లతో ఖమ్మం మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, అభివృధిలో వెనుకడుగు వేయకుండా ప్రజలకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి చేయాల్సిన అభివృద్ధిపై మరింత దృష్టి పెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు మోతారపు శ్రావణి, రాపర్తి శరత్, మునిసిపల్ ఇఇ క్రిష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, విద్యుత్ ఏడిఇ రమేష్, మాజి డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, సుధాకర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వామ్మో చీప్ కొరత.. తక్కువ ధర మద్యానికి భారీ డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 25:: రాష్ట్రంలో చౌక మద్యానికి (చీప్ లిక్కర్)కు భారీ డిమాండ్ పెరుగుతోంది. ఫలితంగా చౌక మద్యానికి తీవ్ర కొరత ఏర్పడుతోంది. ఉత్పత్తికి మించి డిమాండ్ పెరగడంతో ఆబ్కారీ శాఖకు చీప్ బెంగ పట్టుకుంటోంది. గుడుంబాను కట్టడి చేయడం, కల్తీ కల్లును అరికట్టడం వంటి చర్యలతో పేదలు తాగే చీప్ లిక్కర్‌కు అనూహ్యంగా వినియోగం పెరిగింది. ప్రధానంగా అల్పాదాయ, పేదవర్గాలు నివసించే గ్రామీన, మండల ప్రాంతాల్లో చౌక మద్యానికి విపరీతంగా డిమాండ్ ఏర్పడింది. ఎన్నడూ లేని రీతిలో చీప్ లిక్కర్ విక్రయాలు జరుగుతుండటంతో మద్యం వ్యాపారుల నుంచి డిపోలకు తాకిడి పెరిగింది. దీంతో ప్రభుత్వ మద్యం డిపోలు వారు అడిగినంత స్టాకును ఇవ్వలేకపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కొరతతో చౌక మద్యంపై రేషనింగ్ విధించినట్లు తెలిసింది.

రాష్ట్రంలోని మొత్తం మద్యం విక్రయాల్లో 40శాతం వాటా ఉన్న చీప్ లిక్కర్ క్రమంగా తన వాటాను పెంచుకుంటోంది. తాజాగా గుడుంబా, కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతుండటం కూడా చీప్ వినియోగం పెరగడానికి దోహదపడిందని ఆబ్కారీ అధికారులు అంటున్నారు. ఇప్పుడున్న నెలకు 4 లక్షల పెట్టెల డిమాండ్ అనూహ్యంగా 5నుంచి 6 లక్షల పెట్టెలకు పెరిగింది. కొన్ని జిల్లాల్లో చీప్ లిక్కర్‌కు కొరత ఏర్పడిందని తెలుస్తోంది. టీఎస్‌బీసీఎల్ డిపోలలో కూడా చీప్‌కు కొరత ఏర్పడిందని సమాచారం. కాగా రాష్ట్రంలో ఉన్న 17 డిస్టిలరీలలో రెండు డిస్టిలరీలు పనిచేయడంలేదు. మిగతా 15లో ఐదు డిస్టిలరీలు మాత్రమే చీప్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. మొత్తం 15 డిస్టిలరీలలో 17.55 లక్షల ప్రూఫ్ లీటర్ల అన్ని రకాల మద్యం ఉత్పత్తి అవుతోంది.

మిగతా పెద్ద డిస్టిలరీలు చీప్‌ను తయారు చేసేందుకు సుముఖంగా లేవు. అవన్నీ ప్రీమియం, మీడియం మద్యాన్ని మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఉత్పత్తి చేస్తున్న ఐదు డిస్టిలరీలను అదనపు ఉత్పత్తులు చేయాలని ఆబ్కారీ శాఖ కోరింది. ఇందుకు వెంటనే అదనపు ఉత్పత్తులకు అనుమతులను జారీ చేసింది. కాగా మరోవైపు ఇటీవలే మల్కాజ్‌గిరీలోని ఒక డిస్టిలరీ తన చీప్ ఉత్పత్తులను నిలిపివేసింది. మరో రెండు కంపెనీలు కూడా చీప్ ఉత్పత్తిని తగ్గించి వేయడంతో నవంబర్‌లో తీవ్ర కొతర నెలకొంది. డిసెంబర్‌లో అది మరింత ప్రభావం చూపింది.

తాజాగా మద్యం డిమాండ్ పెరగడంతో కొత్త డిస్టిలరీలకు ప్రభుత్వం ద్వారాలు తెరిచింది. 2006నుంచి పెండింగ్‌లో ఉన్న నూతన డిస్టిలరీల ఏర్పాటుకు అడ్డంకులను తొలగించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా నూతన డిస్టిలరీల ఏర్పాటుతో కొరతను అధిగమించవచ్చని ప్రభుత్వం భావించింది. గతేడాది అనుకున్నదే తడవుగా నూతన డిస్టిలరీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మరోవైపు తాజాగా చీప్ లిక్కర్‌కు ఏర్పడిన కొరతపై ఆబ్కారీ శాఖ అధికారులు ఉన్నపళంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇదివరకే ఇలాంటి పరిస్థితిని ఊహించామని, అందుకే ముందస్తుగా నూతన నోటిఫి?కేషన్ జారీ చేశామని, అదనపు ఉత్పత్తులకు వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని సూచించింది.

ఈ నేపథ్యంలో చీప్‌ను ఉత్పత్తి చేస్తున్న 7 డిస్టిలరీలకు అదనపు ఉత్పత్తులతోపాటు కొత్తగా రెండు డిస్టిలరీలకు లైసెన్సులను జారీ చేసేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తాజాగా మెదక్ జిల్లా సంగారెడ్డిలో ఎంఎస్ డిస్టిలరీ ఏర్పాటుకు ఇటీవలే అధికారులు అనుమతులు జారీ చేసి లైసెన్సును జారీ చేశారు.

పల్లె ప్రగతి నిరంతర ప్రక్రియ.. నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం నిరంతరం కృషి చేయాలి

కరీంనగర్, ఫిబ్రవరి 25:పల్లె ప్రగతి ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం అధికారులు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులకు సూచించారు.

శనివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏపీవో, ఏపీఎం, ఎంపీడీవో, డీపీవో, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్‌డీవో అధికారులతో పల్లె ప్రగతిపై నిర్వహించిన సమావేశంలో సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. అధికారులు ప్రతి రంగంలో బాగా పనిచేస్తేనే అనుకున్న లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు. స్వచ్ఛభారత్‌లో దేశంలో కరీంనగర్ జిల్లా టాప్‌లో ఉన్నందుకు అభినందించారు. పల్లె ప్రగతి నిరంతర ప్రక్రియ అన్నారు. గ్రామాల్లో శుభ్రత, పచ్చదనం, 24/7 నీటి సరఫరా లక్ష్యంగా పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలనే ధ్యేయంతో గ్రామాల్లో డంపింగ్ యార్డ్, ట్రాక్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలను క్లీన్ అండ్ క్లీన్‌గా ఉంచి భవిష్యత్ తరాలు రోగాలను బారిన పడకుండా చూడాలన్నారు. ఇంట్లో,ఇంటి బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

గ్రామాల్లో మార్పు వచ్చే దిశగా పనిచేయాలన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టకముందు గ్రామాల పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉంది అనే మార్పు కనబడాలి అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి డంపింగ్ యార్డకు తరలించి వర్మి కంపోస్టు తయారు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ సిబ్బంది ప్రతిరోజు గ్రామ పరిసరాలను పరిశీలించాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం అధికారులకు స్పష్టత ఉండాలన్నారు. గ్రామాల్లో వెలుగైన సేవలు అందించేందుకు 9300 పంచాయతీ సెక్రెటరీలను ప్రభుత్వం నియమించిందని, వారు బాగా పనిచేస్తున్నందునే ప్రభుత్వం వారి వేతనం రూ. 15000 నుండి రూ. 30 వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పల్లె ప్రగతి బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.

జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా దేశంలోనే మంచి స్థానంలో నిలిచిందని తెలిపారు. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జిల్లాలో చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాలు వివరాలను కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు.

ఈ సమావేశంలో జేసీ ఆర్‌డీ ప్రదీప్ శెట్టి, అదనపు కలెక్టర్ గరీమగర్వాల్, జిల్లా పరిషత్ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ టోప్పో, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డీఆర్‌డీవో శ్రీలత, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంపీఓలు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం, సహకార రంగాలపై బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రసంగించిన ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు వ్యవసాయం, సహకార రంగాల మీద జరిగిన బడ్జెట్ అనంతర వెబినార్ లో ప్రసంగించారు. 2023 కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన అనేక నిర్ణయాలు సమర్థంగా అమలు చేయటానికి వీలుగా ఆలోచనలు, సలహాలు స్వీకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన 12 బడ్జెట్ అనంతర వెబినార్ సిరీస్ లో ఇది రెండవది.

సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ, ఈ ఏడాదితో బాటు గడిచిన 8-9 సంవత్సరాల బడ్జెట్లలో వ్యవసాయ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2014 లో వ్యవసాయ బడ్జెట్ 25,000 కోట్ల లోపు ఉండగా ఇప్పుడు అది ఐదు రెట్లు పెరిగి లక్షా 25 వేల కోట్లకు చేరిందని గుర్తు చేశారు. "ఇటీవలి కాలపు ప్రతి బడ్జెట్ ను గ్రామాల, పేదల, రైతుల బడ్జెట్ అంటున్నారు" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

స్వాతంత్ర్యం వచ్చాక చాలా కాలం భారత వ్యవసాయ రంగం దీన స్థితిలో సాగిందని చెబుతూ, మన ఆహార భద్రత కోసం విదేశాల మీద ఆధారపడటాన్ని ప్రధాని గుర్తు చేశారు. కానీ ఇప్పటి రైతులు దేశాన్ని ఆత్మ నిర్భర్ (స్వయం సమృద్ధం) చేయటంతో బాటు ఆహార ధాన్యాలు ఎగుమతి చేయగలిగే స్థితికి వచ్చారన్నారు. "నేడు భారతదేశం అనేక రకాల వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేస్తోంది" అన్నారు. స్వదేశ, విదేశ మార్కెట్లను రైతులకు అందుబాటులోకి తీసుకురావటానికి ప్రభుత్వం చేసిన కృషి ఫలితమే ఇదని చెప్పారు. స్వయం సమృద్ధి విషయానికొచ్చినా, ఎగుమతులైనా భారతదేశం పాత్ర కేవలం వరికి, గోధుమలకే పరిమితం కాకూడదన్నారు. దిగుమతుల గురించి ప్రస్తావిస్తూ, 2021-22 లో పప్పుధాన్యాల దిగుమతికి రూ.17 వేలకోట్లు వెచ్చించగా, విలువ జోడించిన ఆహారోత్పత్తుల దిగుమతికి రూ. 25 వేల కోట్లు, వంట నూనెల దిగుమతికి రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించామన్నారు. మొత్తంగా వ్యవసాయోత్పత్తుల దిగుమతులన్నీ కలిసి 2 లక్షల కోట్లు అని చెప్పారు. అందుకే రకరకాల వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి పెంచేందుకు ఈ రంగంలో దేశం 'ఆత్మ నిర్భర్' అయ్యేందుకు బడ్జెట్ లో అనేక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. ఆ విధంగా దిగుమతులమీద పెడుతున్న ఖర్చు మన రైతు ఇళ్ళకే చేరేట్టు చూస్తున్నామని ఈ సందర్భంగా ప్రధాని వివరించారు. గరిష్ఠ మద్దతు ధర పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంపు, ఆహార శుద్ధి పార్కుల సంఖ్య పెంపు, వంట నూనెల విషయంలో పూర్తిగా స్వయం సమృద్ధి సాధించటానికి కృషి లాంటి అంశాలను ప్రధాని ఉదాహరించారు.

వ్యవసాయ రంగం ఎదుర్కుంటున్న సవాళ్ళకు పరిష్కారం లభించేదాకా సంపూర్ణ అభివృద్ధి లక్ష్యాన్ని సాధించలేమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ రంగ నవకల్పనలు, పెట్టుబడులు ఈ రంగానికి దూరంగా ఉండటం వలన దేశ యువత మిగతా రంగాలతో పోల్చినప్పుడు వ్యవసాయ రంగంలో పాల్గొనటం లేదని అన్నారు. ఈ శూన్యాన్ని భర్తీ చేయటానికి ఈ సంవత్సరం బడ్జెట్లో చాలా ప్రోత్సాహకాలు ప్రకటించామన్నారు. యూపీఐ ఓపెన్ ప్లాట్ ఫామ్ తో పోల్చి చెబుతూ, వ్యవసాయ రంగంలో డిజిటల్ పబ్లిక్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లాట్ ఫామ్ వలన అగ్రి టెక్ లో పెట్టుబడులు, నవకల్పనల అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రవాణా సౌకర్యాల మెరుగుదల, పెద్ద మార్కెట్లు అందుబాటులోకి రావటం, టెక్నాలజీ ద్వారా బిందు సేద్యాన్ని ప్రోత్సహించటం, మెడికల్ లాబ్స్ తరహాలోనే భూసార పరీక్షలకు లాబ్స్ ఏర్పాటు చేయటం లాంటి అవకాశాలను ప్రధాని చెప్పుకొచ్చారు. యువత తమ నవకల్పనల గురించి చెబుతూ ప్రభుత్వానికీ, రైతులకూ మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దీనివలన ప్రభుత్వ విధాన నిర్ణయాలు సులువవుతాయన్నారు. వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు తెలియజేయటానికి, అదే సమయంలో డ్రోన్ల ద్వారా పంటను అంచనావేయటానికి కృషి జరగాలన్నారు.

వ్యవసాయ అంకుర సంస్థలకు ప్రోత్సాహక నిధులు సమకూర్చటాన్ని ప్రధాని గుర్తు చేశారు. కేవలం డిజిటల్ మౌలిక వసతులు కల్పించి చేతులు దులుపుకోవటం కాకుండా ప్రభుత్వం నిధుల అందజేత మార్గాలు కూడా పరిశీలిస్తోందన్నారు. యువత, వ్యాపార దక్షత ఉన్న యువ ఔత్సాహికులు తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ళ కిందట ఏమీలేని వ్యవసాయ అంకుర సంస్థలు ఇప్పుడు 3000 కు చేరాయన్నారు.

ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించటాన్ని ప్రస్తావిస్తూ, ఈ గుర్తింపు ద్వారా భారత రైతులకు అంతర్జాతీయ మార్కెట్ల ప్రవేశానికి తలుపులు తెరచినట్లయిందన్నారు. "దేశం ఇప్పుడు ముతక ధాన్యాలను 'శ్రీ అన్న' గా గుర్తించిందని వీటి సాగు చిన్న రైతులకు ప్రోత్సాహంగా మారబోతోందని చెబుతూ, ఈ రంగంలో కూడా అంకుర సంస్థలకు మెరుగైన అవకాశాలుంటాయన్నారు. భారత సహకార రంగంలో కొత్త విప్లవం నడుస్తోందని ప్రధాని వ్యాఖ్యానించారు. అది కొన్ని ప్రాంతాలకో, కొన్ని రాష్ట్రాలకో పరిమితం కాదని కూడా స్పష్టం చేశారు. ఈ ఏడాది బడ్జెట్ లో తయారీ రంగపు సహకార సంస్థలకు వన్ను సంబంధమైన రాయితీలిచ్చామన్నారు. సహకార సంఘాలు నగదు విత్ డ్రా చేసుకుంటే 3 కోట్ల రూపాయల వరకూ, మూలంలో పన్ను మినహాయింపు ఉండబోదన్నారు. 2016-17 కు ముందు చక్కెర సహకార సంఘాల చెల్లింపులకు పన్ను మినహాయింపు ఇచ్చామని,. సహకార చక్కెర కర్మాగారాలు దీనివల్ల 10 వేల కోట్ల లబ్ధిపొందుతాయనిఅన్నారు. ఇంతకు ముందు సహకార సంఘాలు లేని పాడి, మత్స్య సహకార సంఘాల వలన ఇప్పుడు రైతులు ఎంతగానో లబ్ధి పొందుతారన్నారు. గత 8-9 ఏళ్లలో చేపల ఉత్పత్తి 70 లక్షల టన్నుల మేర పెరిగిందని చెబుతూ, రూ.6,000 కోట్ల పీఎం మత్స్య సంపద యోజన వలన చేపల ఉత్పత్తి, మార్కెటింగ్ పెరుగుతాయన్నారు.

ప్రధాని శ్రీ మోదీ తన ప్రసంగం ముగిస్తూ, పిఎం ప్రణామ్ యోజన, గోబర్ధన్ యోజన గురించి ప్రస్తావించారు. రసాయన ఆధారిత వ్యవసాయాన్ని నిరుత్సాహ పరుస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు..

జి.ఓ. నెంబర్ 59 క్రింద స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు

మెదక్, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి):జి.ఓ. నెంబర్ 59 క్రింద స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారి పేరిట ప్రభుత్వం నిర్దేశించిన డబ్బు పక్షం రోజులలోగా పూర్తిగా చెల్లించేలా ఆర్.డి.ఓ. లు తహసీల్దార్లు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ల్యాండ్ పూలింగ్, జి.ఓ.నెంబర్ 59 క్రింద ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ , రెండు పడకల ఇండ్ల ప్రగతి అంశాలపై అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి రెవెన్యూ అధికారులతో మండల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్ల స్థలాల నిర్మాణం కోసం ఆక్రమించిన స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ధర నిర్ణయించిందని ఆ మేరకు స్థలాల క్రమబద్ధీకరణకు జిల్లా వ్యాప్తంగా 203 దరఖాస్తులు రాగా అందులో 7 గురు పూర్తి డబ్బు చెల్లించగా కొందరు మొదటి, రెండవ విడత డబ్బులు చెల్లించారని అన్నారు. మూడు విడతలుగా డబ్బులు చెల్లించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, కాగా ఒకేసారి మొత్తం డబ్బులు చెల్లిస్తే 5 శాతం డిస్కౌంట్ ఇస్తున్నదని, ఇట్టి చక్కటి అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితులలో పక్షం రోజులల్లోగా మొత్తం డబ్బు చెల్లించేలా చూడాలని, వారి పేరట స్థలాలు రిజిస్ట్రేషన్ కు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజోపయోగ అవసరాల నిమిత్తం కావలసిన భూమిని ఎటువంటి వివాదాలకు తావివ్వని విధంగా సేకరణ జరపాలని సూచించారు. రెండు పడకల ఇండ్ల ప్రగతిని సమీక్షిస్తూ ఇళ్ల పట్టాలు అందించిన వివరాలు 4బి పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ముగింపు దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి సంబంధిత వార్డు, గ్రామాలలు ప్రదర్శించి తుది జాబితా తనకు పంపవలసినదిగా కలెక్టర్ రాజర్షి షా సూచించారు . ఈ సమావేశంలో ఆర్డీఓ లు సాయి రామ్, శ్యామ్ ప్రకాష్, మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరను మించిన నియంత నరేంద్రమోదీ

–1947, ఆగస్టు15 అనే లక్ష్మణరేఖను దాటలేకపోయిన చరిత్ర అధ్యయనకారులు

–ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);'భారత దేశ సమకాలీన చరిత్ర రచనలో 1947, ఆగస్టు15 అనే లక్ష్మణరేఖను చరిత్ర అధ్యయన కారులు దాటలేకపోయారని' ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ వ్యాఖ్యానించారు.

చరిత్ర ఏరులా పారుతుండాలి కానీ, దానికి అడ్డు గీతలు ఉండకూడదని అభిప్రాయప డ్డారు. నిజానికి భారత స్వాతంత్ర్యా నంతర చరిత్ర మీద ఒకటి, రెండు మినహా..చెప్పుకోతగిన రచనలు రాకపోవడం విచారకరమన్నారు. మంథన్ సంవాద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సైఫాబాద్‌లోని విద్యారణ్య పాఠశాలలో 'భారత సమకాలీన చరిత్ర – సవాళ్లు' అంశంపై రామచంద్ర గుహ కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇందిరాగాంధీ ఎలాంటి నియంతృత్వ ధోరణులను అవలంభించారో, ఇప్పుడు నరేంద్ర మోదీ కూడా అంతకుమించిన నిరంకుశత్వంతో వ్యవహరిస్తున్నారంటూ విమర్శించారు.

ఒకనాడు కాంగ్రెస్ ఏక పార్టీగా చలామణి అయితే, ఇప్పుడే అదే బాటలో బీజేపీ నడుస్తోందని అన్నారు. దేశంలో 1947నుంచి 1952 మధ్య కాలంలో కొన్ని విపత్కర పరిస్థితులు చోటుచేసుకున్నాయి.

అలాంటి మార్పులను గడిచిన ఐదేళ్లలోనూ చూస్తున్నామంటూ వ్యాఖ్యానించారు. ఒక సామాజిక శాస్త్ర విద్యార్థిగా చిప్కో ఉద్యమం, ఆదివాసీ జీవితాలపై పరిశోధనా రచనలు చేస్తూనే, తానెలా భారతదేశ సమకాలీన చరిత్ర రచయితగా మా రారో రామచంద్ర గుహ వివరించారు. 'ఇండియా ఆఫ్టర్ గాంధీ' రచన క్రమంలో తానెదుర్కొన్న సమస్యలను తెలిపారు. ముఖ్యంగా నెహ్రూ, ఇంది రాగాంధీకి సంబంధించిన చారిత్రక పత్రాలు, దస్తావేజులను వారి కుటుం బమే బయటపెట్టలేదని చెప్పారు. దాంతో గాంధీ కుటుంబానికి సన్నిహితంగా మెలిగిన రాజాజీ వంటి ఒకరిద్దరి ఆత్మకథారచనలద్వారా తనకు కావాల్సిన సమాచారాన్ని తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇదే పుస్తక రచనలో.. సమకాలీన చరిత్రను కాలక్ర మంలో పొందుపరచడం తోపాటు దాన్ని ఏ పద్ధతిలో చెప్పాలి అనే విషయాల పట్ల తానెక్కువ శ్రమించాల్సి వచ్చిందని ఆయన వివరి ంచారు. చరిత్రకారులు నిష్పక్షపాతం గా ఉండాలి కానీ, ఏదో ఒకవైపు వాళ్లు పక్షపాతం వహిస్తున్నట్టు బయటివాళ్లకు అనిపించడం కూడా సహజమని చెప్పారు. ఈ మధ్యకాలంలో శాస్త్ర, సాంకేతిక తదితర రంగాలపై సమకా లీన చరిత్ర రచనలు కొన్ని వస్తుండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి మంథన్ నిర్వాహకులు విక్రమ్, ఆర్వీఐ మాజీ గవర్నర్ వైవీ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ కాకి మాధ వరావు, విశ్రాంత ఐపీఎస్ అరుణ బహుగుణ, పద్మశ్రీ పురస్కార గ్రహీత శాంతాసిన్హా హెచ్‌బీటీ గీతారామ స్వామి, రచయిత్రి అమితా దేశాయ్, సినీనటి చందనా చక్రవర్తి తదితరులు హాజరయ్యారు.

దరావత్ ప్రీతి ఆత్మహత్యకు ప్రేరేపించిన దోషులను కఠినంగా శిక్షించాలి...

బానోత్ రవీందర్ నాయక్ ఎంపీటీసీ బొమ్మకల్ మరియు ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ మహబూబాద్ జిల్లా.

మహబూబాబాద్, ఫిబ్రవరి 25:(నేటినిజం ప్రతినిధి): ధరావత్ ప్రీతిని మానసికంగా హింసించిన దోషులను కఠినంగా శిక్షించాలని మహబూబాబాద్ జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ మరియు బొమ్మకల్ ఎంపీటీసీ బానోత్ రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. దరావత్ ప్రితి గిరిజన బాలిక ఎన్నో ఉన్నత ఆశయాలతో, పట్టుదలతో మెడికల్ విద్య అభ్యసించి పేద ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో వైద్య రంగం వైపు అడుగులు వేసి ఎంజిఎంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ అనస్థీషియా జూనియర్ గా సేవలు చేస్తున్న తరుణంలో సీనియర్ డాక్టర్ ఎన్నో విధాలుగా మానసికంగా చాలా రోజులనుంచి హింసిస్తున్నా అతడిపైన కెఎంసి కాలేజీ అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం జరిగింది. సమాజం లో గడిచిన కాలంలో గిరిజన బాలికల పైన ఎన్నో దాడులు, అగత్యాలు జరిగాయని, ఇకనైనా యావత్తు బంజారా సమాజం మేల్కొవాలన్నారు., ప్రీతికి న్యాయం జరిగేంత వరకు గిరిజనులంతా పోరాటం చేయాలని ప్రజలను కోరుతున్నానని అన్నారు. ఇట్టి విషయం పై పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సిపి కి ఫోన్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. పైఅధికారులు దీనిపైన స్పందించి అట్టి అధికారి పై సత్వరమే చర్యలు తీసుకొని తగు న్యాయం చేయాలనీ గిరిజన సమాజం డిమాండ్ చేస్తుంది.

ఆహ్వానం
సత్యమేవ జయతే
పట్టాభి కళాపీఠము
నవ్యాంధ్ర రచయితల సంఘం
గుంటూరుజిల్లా శాఖ
ఆధ్వర్యంలో
డా॥యల్లాప్రగడ మల్లికార్జునరావు రచించిన
జాతీయ కవిచక్రవర్తి దామరాజు పుండరీకాక్షుడు పుస్తకంపై సమీక్ష
సమీక్షకులు : డా॥పి.వి.సుబ్బారావు
కవి సమ్మేళనం
26, ఫిబ్రవరి 2023 ఆదివారం ఉ॥ 10.00 గం॥కు
గుంటూరు బ్రాడీపేట-ఎస్‌హెచ్‌వో హాలులో..
సభాధ్యక్షత
శ్రీ బండికల్లు జమదగ్ని,
గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి-నవ్యాంధ్ర రచయితల సంఘం
ముఖ్య అతిథి
శ్రీ గోలి లక్ష్యయ్య, డియస్పీ, బాపట్ల జిల్లా
అతిథులు
శ్రీ షేక్ ఇస్మాయిల్, రచయిత & రిటైర్డు ఆర్డీవో
శ్రీ బంగార్రాజు కంఠ, సుప్రసిద్ధ కవి
శ్రీ కోసూరి రవికుమార్, అరసం పల్నాడు జిల్లా కన్వీనర్
శ్రీ య

పాలిటెక్నిక్ విద్యార్థులకు "కమ్యూనికేషన్ స్కిల్స్" అనే అంశంపై శిక్షణ

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ, ఫిబ్రవరి 25: వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యములో "కమ్యూనికేషన్ స్కిల్స్'' అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ సాధనకు, ఉద్యోగ ఉన్నతికి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, క్రమశిక్షణ, నిబద్ధత, సమయపాలన, సహానుభూతి అత్యవసరమన్నారు. నిరుద్యోగ యువత నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి టాస్క్ చేస్తున్న కృషిని వివరించారు. టాస్క్ (టాస్క్) హైదరాబాదుకు చెందిన ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ శ్రీ రామ్ మనోజ్ మాట్లాడుతూ ఉద్యోగ సాధనకు ఆంగ్ల భాషపై పట్టు, సమాచార నైపుణ్యాలు, శరీర భాష, బృంద చర్చలు, మౌఖిక పరీక్షలకు అవసరమైన మెలు కువలు సోదాహరణంగా వివరిం చారు. ఈ కార్యక్రమములో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ శాఖాధి వతి జె. రవికుమార్, కళాశాల టాస్క్ కోఆర్డినే టర్ దాసరి సాగర్ పాల్గొని ప్రసంగిం చారు. ఈ శిక్షణలో కళాశాల సివిల్ విభాగ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజ కవర్గం రుద్రవరం జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వంచే జారీ అయిన స్టడీ మెటీరియల్, హోమ్ వర్క్ మెటీరియల్, అభ్యాస దీపికలను శనివారం అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చక్కగా చదువుకొని, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉరిడి రాంరెడ్డి, ఎంపీటీసీగాలి పెళ్లి సువర్ణ స్వామి, విద్యాకమిటీ చేర్మెన్, ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రాజన్నను దర్శించుకున్న సందీప్ కుమార్ సుల్తానియా

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ కార్యదర్శి నందీప్ కుమార్ సుల్తానియా దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అర్చకులు ఆలయ మండపంలో వారికి ఆశీర్వచనం గావించగా, అధికారులు రాజన్న కండువా, లడ్డు ప్రసాదం అందజేశారు.

నరేంద్ర మోదీ సచ్చీలుడైతే.. అదానీపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలి : మంత్రి వేముల

నిజామాబాద్, ఫిబ్రవరి 25: ప్రధాని నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) సచ్చీలుడైతే.. అదానీ(ంటజీనితి) పై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి (ఓతినితిబబివతీ ఖతీజీబష్టజీనిబిష్ట ఖీవటటఎ) డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గంలోని బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన సుమారు 500 మంది రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో పని చేసేందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

దేశంలో మోదీ అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కేసీఆర్ ఒక్కరే పోరాటం చేస్తున్నారని, ఆయనకు అందరూ మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఎనిమిదేళ్ల మోదీ పాలనలో ఎవరికి లాభం జరిగిందో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రభుత్వం చేస్తున్న మంచిపనులపై బీజేపీ కొడిగుడ్డుపై ఈకలు పీకినట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు పల్లెలకు వస్తున్నాయి ? కేసీఆర్ ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు వస్తున్నాయో గమనించాలని సూచించారు.

రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ.3.70లక్షలకోట్లు పన్నులరూపంలో కడితే ఇచ్చింది కేవలం రూ.1.70లక్షలకోట్లు మాత్రమేనన్నారు. మిగతా సొత్తంతా బీజేపీ పాలిత రాష్ట్రాలకు తరలిస్తునారన్నారు. మోదీ ప్రధాని అయ్యాక డాలర్‌తో రూపాయి విలువ ఎన్నడూ లేని విధంగా క్షీణించిందన్నారు. మోదీ పాలనలో నిరుద్యోగ రేటు 7శాతానికి పెరిగిందని, పెట్రోల్ ధర రూ.110, డీజిల్ ధర రూ.100 దాటిందని గుర్తు చేశారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.450 నుంచి రూ.1200 వరకు పెరిగిందని, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా ఇంధన ధరలు పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపుతున్నారని ఆరోపించారు.

2జీ స్పెక్ట్రమ్ రూ.1.70లక్షల కోట్లకు అమ్ముడుపోతే ఆ విషయంలో అవినీతి జరిగిందని గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో గోల చేసిన మోదీ.. 15 ఏళ్ల తర్వాత 5జీ స్పెక్ట్రమ్ 1.48లక్షల కోట్లకే అమ్మి.. రూ.10లక్షల కోట్ల అవినీతికి పాల్పడింది నిజం కాదా? అని ప్రశ్నించారు. రుణమాఫీ, 5జీ స్పెక్ట్రమ్‌లాంటి రెండు కేసుల్లోనే మోదీ, అమిత్ షా దాదాపు రూ.22లక్షల కోట్ల అవినీతి చేశారని ఆరోపించారు. అక్రమంగా వచ్చినడబ్బులు వెదజల్లుతూ స్వైర విహారం చేస్తున్నారని, విసకుంటే తప్పుడు కేసులతో వేధిస్తున్నారని మండిపడ్డారు. అవినీతిని ప్రశ్నిస్తున్న కేసీఆర్ కుటుంబంపై పడ్డారని ఆరోపించారు. సుప్రీం కోర్టు వారి ఆగడాలన్నింటిని గమనిస్తుందని, అవినీతి బీజేపీ నేతలకు బేడీలు తప్పవని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ వేసే ప్రతి అడుగు రైతుల కోసమే : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, ఫిబ్రవరి 25:' అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే నినాదంతో ముందుకు వస్తున్న బీఆర్ఎస్, కేసీఆర్ వైవు దేశ ప్రజలంతా ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ వేసే ప్రతి అడుగు రైతుల కోసమే నని ఆయన స్పష్టం చేశారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అన్నారు.' ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ధాన్యం కొనుగోలుకు కాంటాలు వచ్చాయి. భూమికి బరువయ్యేంత పంట పండింద' ని వివరించారు . దేశ వ్యవసాయ వృద్ధిరేటు 4 శాతం ఉంటే, తెలంగాణ వ్యవసాయ వృద్ధిరేటు 8 శాతం ఉన్నదని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు రూ.86.97 కోట్లు అదనంగా నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సమైక్య పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని వివరించారు.

రైతుబంధు కింద..

2019లో 2 లక్షల 35 వేల 534 మంది రైతులకు రైతు బంధు ప్రాజెక్టులో 10 కిలోమీటర్ల పనిలో 9.70 కిలోమీటర్ల పని పూర్తయ్యిందని, కేవలం 300 మీటర్ల పని పెండింగులో ఉన్నదని వివరించారు. ఇప్పటికే గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.86.97 కోట్లు అదనంగా నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సమైక్య పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని వివరించారు.

రైతుబంధు కింద..

2019లో 2 లక్షల 35 వేల 534 మంది రైతులకు రైతు బంధు ఇవ్వగా, 2022లో 3 లక్షల 3 వేల 333 మంది రైతులకు అందించినట్లు వెల్లడించారు. , కేంద్ర బీజేపీ పీఎం కిసాన్ యోజన కింద రైతులకు 2019లో 1.74 లక్షల మంది రైతులకు ఇవ్వగా, 2022లో 1.39 లక్షల మంది రైతులకు తగ్గించిందని విమర్శించారు.

త్వరలోనే ఉగాది పండుగ తర్వాత 250 కోట్లతో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ చేస్తామన్నారు. ఇంటి జాగలో ఇల్లు కట్టుకునేందుకు ఉగాది పండుగ తర్వాత నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

-జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి పీబీ శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25: (నేటినిజం ప్రతినిధి): డిగ్రీ విద్యార్థులు ఒక ప్రణాళిక బద్ధంగా చదివి తమ అత్యున్నత లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పిబి శ్రీనివాసచారి కోరారు. వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నోవాట ఫీస్ట పేరుతో ఏర్పాటు చేసినటువంటి ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి పిబి శ్రీనివాస్, వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి పాల్గొన్నారు. ముందుగా జిల్లా ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక వ్యక్తి జీవితంలో మూడు సంవత్సరాల డిగ్రీ విద్య అమూల్యమైనదని ఇట్టి సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అత్యున్నత స్థాయికి చేరుకోవాలని వారు కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యం కలిగిన పరిజ్ఞానం కలిగిన డిగ్రీ విద్యార్థులకు సైతం మంచి ఉద్యోగాలు లభిస్తున్నాయని తనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమం మరొక ముఖ్య అతిథి అయినటువంటి వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ స్థాయిలోనే తమ జీవితానికి ఒక ఉన్నత లక్ష్యాలు నేర్పరచుకొని నిరంతరం శ్రమిస్తూ సమయపాలన పాటిస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైన వాటిని అధిగమిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగం ఉపాధి కోసమే కాకుండా నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించేటువంటి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి తమ వంతు కృషి చేయడం ద్వారా అభివృద్ధికి దోహదం చేయాలని వారు హితోపదేశించారు. విద్య విద్యార్థుల జీవితంలో వెలుగు నింపుతుందని తెలిపారు .ప్రస్తుతం తెలంగాణలో ఉద్యోగుల జాతర కొనసాగుతుందని అట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగం సంపాదించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో అగ్రహారం కళాశాల అన్ని వసతులు కలిగిన ఘన చరిత్ర కలిగిన ఏకైక కళాశాల అని ఇట్టి కళాశాలలో అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని మంచి దేశ పౌరులుగా ఎదగాలని వారు కోరారు. కళాశాల తిరిగి వైభవాన్ని సంతరించుకుంటుందని ఈ సంవత్సరం డిగ్రీ అడ్మిషన్లు గత సంవత్సరం పోలిస్తే పెరిగాయని కళాశాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన అధ్యాపకులు డిజిటల్ తరగతి గదులు ఆధునిక లైబ్రరీ మరి ఆహ్లాదకరమైన వాతావరణము ఉందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఉద్యోగ ఉపాధికి అవసరమైన అన్ని నైపుణ్యాలను పెంపొందించడానికి అధ్యాపకు బృందం కృషి చేస్తుందని ఇట్టే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అత్యున్నత ఫలితాలను సాధించాలని వారు కోరారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నృత్యాలు పాటలు స్కిట్స్ తో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, అకాడమిక్ సమన్వయకర్త మధు రాజేష్ ఈ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ మల్లారెడ్డి ఐపిఎస్సి సమన్వయకర్త వి వెంకటేశ్వర్లు అధ్యాపకులు డాక్టర్ ఆఫ్ సారి ఉస్మాని కే రాజేష్ డాక్టర్ ఎం ప్రభాకర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసులు ఏమో అంజలి వై నారాయణ వై నరసయ్య కేవై కరుణ కే మధుబాబు ఎం దీపిక అర్జున్ రమేష్ బాబు ఫకీర్ బాబా రమేష్ శర్మ నిర్మల గోపికృష్ణ శాంతి కుమార్ రాధా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం- ముగిసిన సుందరకాండ కథాగానం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25:వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య నారాయణపేట జిల్లా కేంద్రంలోని జి.పి.శెట్టి ఫంక్షన్ హాల్ లో శనివారం స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి స్వాతి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి స్వాతి దంపతులు జిల్లా కేంద్రంలోని జిపి శెట్టి ఫంక్షన్ హాల్ లో గత ఐదు రోజులుగా సుందరకాండ పారాయణ రచయిత ఎం.ఎస్ రామారావు మనవడు వేద పండితులు శ్రీనివాసరావు చే సుందరకాండ కథాగానం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకాన్ని ఆధ్యాత్మిక సొబగు, భక్తి పారవశంతో నేత్రపర్వంగా నిర్వహించారు.

అంతకుముందు ఎమ్మెల్యే దంపతులు పట్టణంలోని గొడుగుగేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. సీతా నవేత ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్రగా సన్నాయి మేళ తాళాలతో జి.పి.శెట్టి ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన కళ్యాణమంటపంలో వేద పండితులు సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవ వేదమంత్రాలతో నారాయణపేట పట్టణమంతా మార్మోగింది. కళ్యాణం అనంతరం ఎమ్మెల్యే దంపతులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎన్ పి ఎన్ వెంకటేశ్వర్లు, డిఎస్పి సత్యనారాయణ, జడ్పీ వైస్ చైర్పర్సన్ సురేఖ, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, ఎంపీపీ అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి జడ్పిటిసి అంజలి, మరికల్ ఎంపీపీ శ్రీ కళ దంపతులు, కౌన్సిలర్లు జొన్నల అనిత సుభాష్, అమ్మపల్లి శిరీష చెన్నారెడ్డి, మేఘా శ్రీపాద్, దొడ్డి వరలక్ష్మి కతలప్ప, బసపురం నారాయణమ్మ వెంకటి, బండి రాజేశ్వరి శివరాం రెడ్డి, సరితా సతీష్ గౌడ్, మహేష్, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు వేపూరి రాములు, విజయ సాగర్ ఇతర ప్రముఖులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి 'చింతన్ శివిర్'ను అసోంలోని కజిరంగా జాతీయ పార్క్‌లో నిర్వహించనున్న ఆయుష్ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:ఆయుష్ మంత్రిత్వ శాఖ, 2023 ఫిబ్రవరి 27, 28 తేదీల్లో అసోంలోని కజిరంగా జాతీయ పార్క్‌లో "చింతన్ శివిర్" నిర్వహించనుంది. కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీ శర్వానంద సోనోవాల్‌తో పాటు ఆయుష్ శాఖ సహాయ మంత్రి డా.ముంజపర మహేంద్రభాయ్ కూడా ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రముఖ వక్తలు, నిపుణులు, ఆయుష్ మంత్రిత్వ శాఖ అధికారులు, మరికొందరు ప్రముఖులు కూడా చింతన్ శివిర్‌లో పాల్గొంటారు. ఆయుష్ విభాగాలు ఉ సాంప్రదాయ వైద్యంలో ఇప్పటికే ఉన్న విధానాలను భవిష్యత్‌లో మరింత మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై రెండు రోజుల సమావేశాల్లో చర్చిస్తారు. మంత్రిత్వ శాఖ, ఆయుష్ విభాగాలు రెండింటికీ ఒక భవిష్యత్ మార్గాన్ని చూపేలా ఈ సమావేశాలు సాగాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రెండు రోజుల సమావేశాల్లోస ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, విద్య మంత్రిత్వ శాఖ, అసోం ప్రభుత్వం, నీతి ఆయోగ్, పరిశ్రమలు, అంకుర సంస్థల ప్రతినిధులు, విద్యావేత్తలు, నిపుణులతో ప్యానెల్ చర్చలు జరుగుతాయి. ఇతర ఆయుష్ వర్గాలతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయి.

"డిజిటల్ హెల్త్ అండ్ టెక్నాలజీ ఇన్ ఆయుష్" అనే అంశంపై ఫిబ్రవరి 27న 1వ సెషన్ జరుగుతుంది. అదే రోజున జరిగే 2వ సెషన్‌లో, "ఆయుష్ రీసెర్చ్, ఫ్యూచర్ స్ట్రాటజీ, ఛాలెంజెస్ అండ్ వే ఫార్వర్డ్" అనే అంశంపై చర్చలు జరుగుతాయి. 3వ సెషన్‌లో, ఆయుష్ విద్యలో భవిష్యత్ కార్యక్రమాలు, సామర్థ్య నిర్మాణం, ఉపాధి కల్పన, ఎన్ఈపీ గురించి మాట్లాడతారు.

'ఆయుష్ ఔషధ పరిశ్రమలు, సేవలు, ఆయుష్ ఉత్పత్తుల ప్రామాణీకరణలో ఎదరవుతున్న సవాళ్లు, వాటిని అధిగమించే ముందడుగులు' అనే అంశంపై రెండో రోజు సమావేశంలో చర్చలు జరుగుతాయి. ఆయుష్ మార్కెట్‌లో, ప్రపంచంతో పోలిస్తే భారతదేశం వేగంగా వృద్ధి చెందింది. ప్రపంచ మార్కెట్‌లో భారత్‌కు 2.8 శాతం వాటా ఉన్న నేపథ్యంలో ఈ సెషన్ చాలా ముఖ్యమైనది. 'ప్రజారోగ్యంలో ఆయుష్, సవాళ్లు, అధిగమించే మార్గాలు'పై తర్వాతి సెషన్ ఉంటుంది.

ఆయుష్ విభాగాల్లో అంకుర సంస్థల వ్యవస్థను నిర్మించేందుకు, ఆయుష్ అంకుర సంస్థలు ఉ తయారీదార్లను ప్రోత్సహించే మార్గాలను గుర్తించడం కూడా ఈ రెండు రోజుల సమావేశం లక్ష్యం. ఆయుష్ కోసం మరింత పటిష్టమైన పరిశోధన ఉ అభివృద్ధి మౌలిక సదుపాయాలను కల్పించడంపై ఈ చర్చలు దృష్టి పెడతాయి. అమృత్ కాల్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయుష్ మంత్రిత్వ శాఖ రూపొందించిన భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా "చింతన్ శివిర్" చర్చలు జరుగుతాయి. రెండు రోజుల సమావేశాల్లో భాగంగా, కజిరంగా జాతీయ పార్క్‌లోని ప్రశాంతమైన వాతావరణంలో ఇతర కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయి. అసోం సంప్రదాయాలు, సంస్కృతి, వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని ప్రత్యక్షంగా చూడడం, అనుభూతి చెందడం ద్వారా ఆహ్వానితులకు అదనపు ప్రయోజనం పొందుతారు.

ప్రస్తుతం, జీ20 దేశాల కూటమికి ఉ ఎస్‌సీవోకి (షాంఘై కార్పొరేషన్ ఆర్గనైజేషన్) భారతదేశం అధ్యక్ష పదవిలో ఉంది. ఆయుష్ వ్యవస్థల ద్వారా ఆరోగ్యాన్ని కోరుకునే ధోరణిలోకి ప్రజలు మారుతున్న సమయంలో ఈ రెండు అంతర్జాతీయ వేదికలకు భారత్ అధ్యక్ష బాధ్యత వహిస్తోంది. ఈ వేదికల ద్వారా ఆయుష్ వ్యవస్థలను ప్రపంచ ప్రజలకు చేరువ చేయడానికి, విస్తరించడానికి వీలుగా, ఆయుష్ సంస్థల నవీకరణ, సాంకేతిక పురోగతితో వాటి అనుసంధానానికి మార్గాలను గుర్తించే విధానాలను రూపొందించడానికి, కొత్త విద్యా విధానంతో ఆయుష్‌ను ఏకీకృతం చేయడానికి, ఆయుష్ ప్రయోజనాన్ని పొందే వృద్ధి సామర్థ్యం ఉన్న ప్రస్తుత సేవలను కూడా గుర్తించడానికి కజిరంగాలో "చింతన్ శివిర్" నిర్వహిస్తున్నారు.

ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి, సాంకేతికత పురోగతిని గరిష్టంగా ఉపయోగించుకోవడంతో పాటు, వాటి సమర్థవంత పంపిణీ విధానాలపై స్పష్టతనిచ్చేలా రెండు రోజుల "చింతన్ శివిర్"లో చర్చల ఫలితాలు ఉంటాయని ఆశిస్తున్నారు.

సమ్మిళిత అభివృద్ధి కోసం ఎంటర్ ప్రైన్యూర్ షిప్ పథకాలపై అవగాహన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాల రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ జాతీయ పశుసంవర్ధక మిషన్ (ఎన్ ఎల్ ఎం), రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకాల గురించి వివరించారు.

దాణా, పశుగ్రాసం అభివృద్ధితో సహా గ్రామీణ కోళ్లు, గొర్రెలు, మేకలు, పందుల పెంపకంలో వ్యవస్థాపకత అభివృద్ధి,జాతి మెరుగుదల ప్రాముఖ్యతను ఏ హెచ్ డి కార్యదర్శి నొక్కి చెప్పారు.

సుస్థిరమైన లాభదాయకమైన రీతిలో పశు ఉత్పాదకతను పెంపొందించడమే డిపార్ట్ మెంట్ ప్రధాన దార్శనికత.

అవగాహన కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ల నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్న సుమారు 2 లక్షల మంది రైతులు

(శిబిరాల ద్వారా కనెక్ట్ అయిన రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాల)

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ ఆకాంక్షాత్మక జిల్లాల్లో 4000 గ్రామస్థాయి శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ల నెట్ వర్క్ ద్వారా తమ శాఖకు చెందిన ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఇతర లబ్ధిదారుల ఆధారిత పథకాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాల, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ వరుసగా 22.02.2023 23.02.2023 న ఈ సమావేశాలకు అధ్యక్షత వహించారు.

ఈ పథకాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు స్కీమ్ పోర్టల్ లలో సి ఎస్ సి ద్వారా ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియజేశారు. కామన్ సర్వీస్ సెంటర్ల నుంచి వర్చువల్ విధానంలో సుమారు 2 లక్షల మంది రైతులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాలా శిబిరాల ద్వారా అనుసంధానమైన రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ, జాతీయ పశుసంవర్ధక మిషన్ , రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకాలు ఇప్పుడు బ్రీడర్ ఫామ్ వ్యవస్థాపకులు, పశుగ్రాస పారిశ్రామికవేత్తల భాగాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ ఎల్ ఎం) గ్రామీణ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను సృష్టించడంలో సహాయం చేస్తుంది. ఆత్మ నిర్భర్ భారత్ దిశగా పశువులు, పాడిపరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకలు, పందుల పెంపకం, మేత, పశుగ్రాసం రంగంలో నిరుద్యోగ యువత, పశువుల పెంపకందారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాలను కల్పించడంలో సహాయం చేస్తుంది. .పశుసంవర్ధక, పాడిపరిశ్రమ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ రైతులతో ముఖాముఖి సందర్భంగా, ఈ పథకాలు గ్రామీణ కోళ్లు, గొర్రెలు, మేకలు,

పందుల పెంపకం అభివృద్ధితో పాటు దాణా, పశుగ్రాసం అభివృద్ధిపై దృష్టి పెడతాయని చెప్పారు. పౌల్ట్రీ ఉత్పాదకత, పాలు , మాంసం ఉత్పత్తిని పెంచడానికి, పోషకాహార భద్రత, ఉపాధి కల్పన, దేశానికి ఆర్థిక శ్రేయస్సును సాధించడానికి ప్రభుత్వం వివిధ పథకాలు / కార్యక్రమాలను అమలు చేస్తోంది. సుస్థిరమైన ,లాభదాయకమైన రీతిలో పశుసంపద ఉత్పాదకతను పెంపొందించడంలో ఈ రంగం పై డిపార్ట్ మెంట్ విస్తృత దార్శనికత, సంబంధం కలిగి ఉంటుంది. పథకాల ప్రభావం, విజయాన్ని ప్రజెంటేషన్ లు, వీడియోల సాయంతో వివరించారు.

యూఏఈ చేరుకున్న తేజస్ యుద్ధ విమానాలు.. విదేశాల్లో తొలిసారి వాయు విన్యాసాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవ